భువన విజయం.. భాషా వైభవం

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా యానాంలోని చైతన్య పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఆకట్టుకుంది. శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులు అష్టదిగ్గజాల వేషధారణతో విద్యార్థులు 'భువనవిజయం' ఘట్టాన్ని ప్రదర్శించారు. భాష మాధుర్యాన్ని చాటుతూ చైతన్యం నింపారు. -న్యూస్‌టుడే, యానాం

బీమా నమోదు అంతంతే!

50 శాతం దాటని రైతులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో రైతులకు ఆసరాగా నిలిచే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో ప్రీమియం చెల్లింపునకు ఈనెల 31తో గడువు ముగియనుంది. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకుంటే.. బీమా అండగా ఉంటుంది. వాస్తవానికి ఈనెల 15తోనే గడువు ముగియగా.. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం ఈ నెలాఖరువరకు అవకాశమిచ్చింది. అయినా కోనసీమ జిల్లాలో పీఎంఎఫ్ బీవైలో ప్రీమియం చెల్లించిన వారు 50 శాతం దాటలేదు. ఇంకా ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉంది.

జిల్లాలో ఇదీ పరిస్థితి

ఖరీఫ్ సాగు విస్తీర్ణం:	1,15,644 ఎకరాలు
ఈ క్రాప్ నమోదు	92,913
బీమా ప్రీమియం చెల్లించింది:	56,270 ఎకరాలు
రైతుల సంఖ్య:	35,467

56,270 ఎకరాలకే..

☛ జిల్లాలో 1.15 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు చేపట్టారు. ఇప్పటివరకు 56,270 ఎకరాలకు మాత్రమే రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో ప్రీమియం చెల్లించారు. ☛ ఈనెల 31వ తేదీతో గడువు ముగుస్తున్న తరుణంలో పంటల బీమాకు ప్రీమియం చెల్లించి, భరోసా పొందాలి. ☛ కౌలు రైతులైతే సీసీఆర్ కార్డు, ఆధార్, బ్యాంకు పాసు పుస్తకం నకలు కాపీలను తీసుకెళ్లి.. ఎకరాకు రూ.76 స్వల్ప ప్రీమియం చెల్లించడం ద్వారా పంటలకు బీమా పొందవచ్చు.

మహిళలకు ఆర్థిక సంతృప్తి

క్యాంటీన్ల ఏర్పాటుకు కసరత్తు

న్యూస్‌టుడే - అంబాజీపేట, రాజోలు

డ్వాక్రా సంఘాల మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. వారుండే గ్రామాల్లోనే కాఫీ, టీ, ఆహార పదార్థాల విక్రయ క్యాంటీన్లు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహిస్తోంది. అరకు కాఫీ, చాయ్‌రాస్తా, గాటోస్ కేఫ్ వంటి ప్రముఖ సంస్థలతో ఒప్పందం చేసుకుంది. ప్రతి జిల్లాలో అయిదు చొప్పున మొత్తం 140 క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు సెర్ప్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటిని జిల్లాలో ఏర్పాటు చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

సహకారం అందించి..

టీ, అల్పాహారం, భోజనం, కాఫీ వంటి ఆహార పదార్థాలను విక్రయించేందుకు తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు. శిక్షణ, పరికరాలు, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి సహాయాన్ని ఆయా సంస్థలు అందిస్తాయి. కార్యాలయాలు, బస్ స్టాండ్లు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, మార్కెట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. నెలకు రూ.లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు.

అరకు కాఫీ దుకాణం నమూనా

జిల్లాలో ఇలా..

ఎస్‌హెచ్‌జీ సంఘాలు	32,924
సభ్యులు	3,32,511

అర్హతలు ఇవీ..

గ్రామీణ స్వయంశక్తి సంఘాలు, గ్రామీణ పేదలు, 18-60 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారు అర్హులు. బ్యాంకు రుణం లేదా ఎస్‌హెచ్‌జీ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తారు. వంటల తయారీ, క్యాంటీన్ నిర్వహణలో ఆసక్తి, బీపీఎల్ కుటుంబాల మహిళలు, రుణాలు తిరిగి చెల్లించడంలో మంచి రికార్డు కలిగిన ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ప్రాధాన్యం ఇస్తారు.

కుటుంబానికో మహిళా వ్యాపారవేత్త లక్ష్యం

ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళను వ్యాపారవేత్తగా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి మండలంలోనూ డ్వాక్రా సంఘాల సభ్యులకు అవగాహన కల్పిస్తున్నాం. వ్యాపారాలు చేసుకునేందుకు ముందుకు వచ్చే మహిళలకు రుణ సదుపాయం కల్పిస్తాం.

- దుండి రాంబాబు, డీఆర్‌డీఏ పీడీ, అమలాపురం

అముడా.. ఖాళీలతో దడ

పరిధి విస్తరిస్తున్నా.. సౌకర్యాలు, సిబ్బంది లేమి

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అమలాపురం పట్టణాభివృద్ధి సంస్థ (అముడా)ను ఏర్పాటు చేసి మూడేళ్లు కావొస్తున్నా పూర్తి స్థాయిలో వసతులు సమకూరలేదు. గత వైకాపా ప్రభుత్వం దీనిని హడావుడిగా ఏర్పాటు చేసి వదిలేసింది. కూటమి అధికారం చేపట్టిన తర్వాత కొన్ని వసతులు కల్పించినా.. ఇంకా సమస్యలు వెన్నాడుతున్నాయి. తాజాగా దీని పరిధిని మరింతగా పెంచడంతో పూర్తి స్థాయిలో నిబంధనలు అమలు చేయడం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది.

ఇద్దరు ముగ్గురితోనే..

● చీఫ్ ప్లానింగ్ అధికారి, ప్లానింగ్ అధికారి, జూనియర్, అసిస్టెంట్ ప్లానింగ్ అధికారులు ఇద్దరు చొప్పున ఉండాలి. ప్రస్తుతం అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి మాత్రమే ఉన్నారు. ● ప్లానింగ్ సెక్రటరీ- 6, సీనియర్ అసిస్టెంట్-1, జూనియర్ అసిస్టెంట్లు-2, ఏఈ-2, డీఈ-1, కార్యాలయ సహాయకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఏర్పాటు చేశారు.. వదిలేశారు

2023, మార్చిలో అముడాను ఏర్పాటు చేశారు. 2024 ఆగస్టు వరకు అముడా నామమాత్రంగానే ఉంది. కూటమి అధికారం చేపట్టిన తర్వాత దీనికి సంబంధించిన పూర్తి స్థాయిలో విధివిధానాలు ప్రకటించారు. ప్రారంభంలో 11 మండలాలు, 120 రెవెన్యూ గ్రామాలతో 896.15 చ.కి. విస్తీర్ణం ఉండేది. ఇప్పుడు 19 మండలాలు, 272 రెవెన్యూ గ్రామాలతో 1765.45 చ.కి.కు పరిధి విస్తరించింది.

కొత్త ఆదాయమార్గం లేక

అముడాకు ప్లాన్ అనుమతులు, లే అవుట్ల ద్వారా మాత్రమే ఆదాయం వస్తోంది. గత రెండేళ్లలో కేవలం రూ. 5.45 కోట్లు మాత్రమే సమకూరింది. ఆ మొత్తం అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనకు ఏమాత్రం చాలని పరిస్థితి ఉంది. నిధులు ఉంటే గిడ్డంగులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోర్డింగ్‌లు నిర్మించి అద్దెలకు ఇచ్చే అవకాశం ఉంది.

ప్రతిపాదనలు పంపాం

అముడాలో సిబ్బంది నియామకం కోసం ప్రభుత్వానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం. దీని పరిధిలోని గ్రామాలు, పట్టణాల్లో నిబంధనలు అమలు జరిగేలా చూస్తాం.

-నైదియాదేవి, జేసీ, అముడా వైస్ ఛైర్‌పర్సన్

పాసుపుస్తకం మంజూరుకు లంచం

అనిశాకు చిక్కిన ర్యాలి వీఆర్వో

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఓ వ్యక్తికి పొలం మ్యుటేషన్ పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేసేందుకు రూ.16,500 లంచం తీసుకుంటూ ర్యాలి వీఆర్వో చొల్లంగి నాగేశ్వరరావు అవినీతి నిరోధక శాఖ (అనిశా) అధికారులకు పట్టుబడ్డారు. ఆత్రేయపురం మండలం ర్యాలి సచివాలయంలో శనివారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. అనిశా అదనపు ఎస్పీ ఎస్.భవ్యకిశోర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ర్యాలి శివారు చిన్నంవారిపాలేనికి చెందిన రైతు లక్ష్మీప్రసన్న తన పొలం సర్వే నంబర్ 381/6లో వారసత్వంగా వచ్చిన 9 సెంట్లు పొలం మ్యుటేషన్, పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ర్యాలి వీఆర్వో చొల్లంగి నాగేశ్వరరావును సంప్రదించగా రూ.16,500 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేసేదిలేక బాధితురాలు అనిశా అధికారులను ఆశ్రయించడంతో వారు వల పన్నారు. ఫిర్యాది లంచం మొత్తాన్ని వీఆర్వోకు అందజేయగా.. ఆ సొమ్మును జేబులో పెట్టుకున్న సమయంలో అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. అనంతరం మధ్యవర్తుల సమక్షంలో లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా, ఎక్కడైనా అవినీతికి పాల్పడితే నిర్భయంగా అనిశాకు తెలపాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భవ్యకిశోర్ తెలిపారు.

తీసుకున్న లంచం డబ్బులతో వీఆర్వో నాగేశ్వరరావు

MRB PRUTHVI TOYOTA
TOYOTA
Build Your Career With Us
Locations: Rajahmundry | Kakinada | Bhimavaram
➤ SALES EXECUTIVES ➤ SERVICE ADVISOR
➤ ACCESSORIES INCHARGE ➤ TEAM LEADER

Contact us to schedule your interview
9701666428 | 9701666490
Send Your Resume: hr@pruthvitoyota.com

WANTED
1. PALM OIL PRODUCTION MANAGER: With 5 Years Experience able to manage Production Activities to work in Ghana, West Africa
2. PALM PLANTATION SUPERVISORS: Having Experience in Growing Palm Plantation to work in Ghana, West Africa.
Contact:9494959595
Email: rvripl@gmail.com
Address:
2-1-59, Opp:Subhadra Arcade Complex, 4th floor, Bhanugudi Junction, Kakinada-533004

VARICOSE VEINS
FREE CAMP
12th Sep, 2026 (9am - 5pm)
FREE
Dr. NITIN RIMMALAPUDI
Consultation & Venous Doppler Scan
WORTH Rs.5000/-

Delta HOSPITALS
deltahospitals.com
Venkateswara Nagar, Rajahmundry
For Registration Call:
85230 44338

అధునాతనమైన రోబోటిక్ హెర్నియా సర్జరీలు

ఖచ్చితత్వం | నైపుణ్యం
తక్కువ నొప్పి & మచ్చలు | త్వరిత రికవరీ
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి.
Dr. Nitin Rimmalapudi, M.S.
Robotic & Laparoscopic Surgeon
Call for an appointment
93 922 922 00

శ్రద్ధాంజలి

మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలు పంచి, మా అందరి ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీమతి మద్దుకూరి రంగనాయకి గారు ది.27-08-2026న స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీమతి మద్దుకూరి రంగనాయకి గారు
W/o మద్దుకూరి సత్యనారాయణమూర్తి (లేటు)
జననం: 17-01-1949 మరణం: 27-08-2026
యండగండి

కుమారులు:	కోడళ్లు:
మద్దుకూరి శ్రీప్రభాకర్	- శ్రీభ్రమర
మద్దుకూరి శ్రీనివాస ప్రసాద్ (లేటు)	- శ్రీప్రసన్న వల్లీసుబ్రహ్మణ్య ఈశ్వరి

మనుమరాండ్రు : అఖిలశ్రీ - సజ్జా బాలశివ, మద్దుకూరి శ్రీసంధ్య, మద్దుకూరి మోహన సువర్చల

పెద్దకార్యం: ది.06-09-2026 ఆదివారం, K.గంగవరం మండలం, యండగండి గ్రామంలో మా స్వగృహం నందు జరుగును.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 23-05-1963 మరణం: 24-08-2026

కీ॥శే॥ శ్రీమతి రావిపాటి సత్యనందం గారు
W/o రావిపాటి హనుమద్ రామ్ గోపాల్

మంచి మనసుకు ప్రతిరూపం... మమతానురాగాల మణిదీపం... మరువలేము నీ రూపం...

ఆత్మీయతను పంచిన అమృతమూర్తి శ్రీమతి రావిపాటి సత్యనందం గారు 24-08-2026 సోమవారం స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. భర్త: రావిపాటి హనుమద్ రామ్ గోపాల్

కుమారులు:	కోడళ్ళు:
రావిపాటి శ్రీ విజయ్ మారుతి రఘురామ్	- రావిపాటి శ్రీరోహిత
రావిపాటి శ్రీ వెంకటకృష్ణ వరుణ్	- రావిపాటి శ్రీహరిత
వియ్యంకుడు:	వియ్యపురాలు:
పాటంశెట్టి వెంకట శేషగిరిరావు	- పాటంశెట్టి సూర్యకుమారి
మరిదిలు: డా॥ రావిపాటి సత్య రఘురామ్ (USA)	-
రావిపాటి సూర్య కళ్యాణ్‌రామ్	- కీ॥శే॥ భాగ్యలక్ష్మి
రావిపాటి శ్రీనివాస రామచంద్రరావు	- వెంకట లక్ష్మి
ఆడపడుచులు: డా॥ పోతుల వాణీరామ్	- డా॥ సూర్యనారాయణమూర్తి (USA)
గాదం గాయత్రీరామ్	- చంద్రశేఖర్
పంతం భవానీరామ్	- గాంధీమోహన్ (Ex. MLA)

మనుమలు, మనుమరాండ్రు: సాన్విరామ్, జశ్విత్, రియాన్స్

స్టాఫ్ & వర్కర్స్:
జ్యోతిర్మయి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, పెద్దాపురం | రామ్‌గోపాల్ షిప్పింగ్ సర్వీసెస్, కాకినాడ | హానెస్ట్ ఆగ్రో ఎంటర్‌ప్రైజస్, కాకినాడ

పెద్దకార్యం: ది. 03-09-2026 గురువారం, కాకినాడ పళ్ళంరాజునగర్ రోడ్ నెం.3Bలో గల మా స్వగృహము నందు జరుగును, సెల్: 98481 60003, 99486 13999

ఆదర్శనేత విగ్రహావిష్కరణ



అంతులేని ప్రజాదరణతో 5 సార్లు శాసనసభ్యునిగా గెలిచి, సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకునిగా నిలిచి, తుదిశ్వాస వరకు ప్రజాజీవితంలో నిస్వార్థ సేవలందించి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించిన మీ జీవితం ఎందరికో ఆదర్శప్రాయం. మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ.. నివాళులర్పిస్తున్నాము.

కొవ్వూరులో విగ్రహావిష్కర్త:
శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి

తదుపరి దొమ్మేరులో, విగ్రహావిష్కర్త:
శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు

తేది.30.08.2026 ఆదివారం ఉదయం గం.10.55 ని.లకు

విచ్చేయు అతిథులకు ఆత్మీయ ఆహ్వానం...

కీ॥శే॥ శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు గారు
మాజీ శాసనసభ్యులు, కొవ్వూరు (కృష్ణబాబు)

కృష్ణబాబు గారి అభిమానులు

(c) eenadu

AUTO

VEHICLES FOR SALE

2019 మోడల్ TATA Magic LED పిక్చర్ P3 క్వాలిటీతో ఉన్నది మంచి రన్నింగ్ కండీషన్‌తో అమ్మకం. Cont: ✆ 93927 25666.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ కం॥ Eternal Nutricare వారి మిల్లెట్ బిస్కట్లు, లడ్డూలు ఇతర ప్రొడక్ట్స్‌కు ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 90633 75585, 63020 17482.

BUSINESS OFFER

ప్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/ పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీ టీమ్ సంపాదన. ✆ 7013203996.

FOR SALE

కాకినాడ, రమణయ్యపేట ఇండస్ట్రియల్ ఏరియాలో రన్నింగ్‌లో గల వాటర్ ప్లాంట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: ✆ 93482 46222

BUILDING CONSTRUCTION

RJY మీ స్థలములో నచ్చిన విధంగా రెసిడెన్సియల్/ కమర్షియల్ బిల్డింగ్స్ కనస్ట్రక్షన్ చేయబడును. రెనోవేషన్/ డిస్మాండలింగ్ ...

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

FINANCIAL SERVICES

INDUSTRY

PROFESSIONAL SERVICES

ASTROLOGY

REAL ESTATE

GENERAL

FLAT FOR SALE

KAKINADA CITY

Flats for Sale East & West Facing ... 2 & 3 BHK ... G.N.CONSTRUCTIONS ✆ 94401 97786, 97055 36786

Kkd, ట్రెజరీ కాలనీ పార్క్‌వద్ద 3BHK, 2100 sft, 2 కార్ పార్కింగ్‌లతో గ్రౌండ్ ఫ్లోర్, ప్రతాప్‌నగర్‌లో 3 BHK 1600 sft ఇండివిడ్యువల్ ఫ్లాట్స్ అమ్మకం. 99899 41785

KAKINADA RURAL

రెడీటు ఆక్యుపై KKD, నడకుదురు IOC పెట్రోల్‌బంక్ దగ్గర వరలక్ష్మి రెసిడెన్సీలో 2BHK డీలక్స్‌ఫ్లాట్స్, అన్నిసౌకర్యాలతో (RERA అప్రూవ్డ్). 7732009999, 9553682727

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి J.N.రోడ్ వాకర్స్‌రోడ్ 1st వీధిలో JMK రెసిడెన్సీలో అమ్మకానికి 3 BHK లగ్జరీఫ్లాట్, పూజగది, లిఫ్ట్, జనరేటర్, మున్సిపల్ వాటర్ కార్‌పార్కింగ్ 9395532032.

రాజమండ్రి శ్యామలానగర్, మల్లిన నగర్‌లో శ్రీలక్ష్మి అపార్ట్‌మెంట్-2లో Flat No.: F1, 1st ఫ్లోర్ S/F 1057 Sftతో అమ్మకం. ✆ 98496 78971.

GENERAL

3BHK 3BR Flat 4yrs old First floor fully furnished North facing 1400 Sft MRO Colony Morampudi, RJY for Sale. Contact Cell: 85001 12740.

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ స్మార్ట్‌సిటీ పల్లంరాజు నగర్, రోడ్ No.3 నందు 372 చ॥గ॥ E/F నివాసయోగ్యమైన ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 99028 49479.

RAJAMAHENDRAVARAM CITY

GENERAL

HOUSE FOR SALE IN 500 SQ.YDS @ PAMARRU 6km to RAMACHANDRA PURAM, Konaseema District

COMMERCIAL BUILDING FOR SALE

93979 09144 75981 11713 75984 92053

LAND FOR SALE

GENERAL

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, గంగరాజునగర్ నాగార్జున బ్యాంక్ కాలనీ వద్ద 150చ॥గ॥ DTCP, అప్రూవ్డ్ సైటు అమ్మబడును. Cont: 70136 94489.

కాకినాడ జగన్నాధపురం శివాలయం పక్క వీధిలో E/F, (38x44) 186 గజాలు స్థలం అమ్మకం ఏడు అడుగులు దారి గజం 35000 ✆ 83418 60666.

కాకినాడ మధురానగర్ జన చైతన్య లేఔట్‌లో ప్లాట్ నెం.284 సౌత్‌ఈస్ట్ కార్నర్ 420 గజాలు స్థలం మరియు గైగోలుపాడు సాయిబాబవద్ద కాలనీలో ప్లాట్ నెం.33 సౌత్‌ఈస్ట్ కార్నర్ 117గజాలు స్థలములు అమ్మకం. 98484 41932, 84648 17999.

KAKINADA RURAL

కాకినాడ చీడిగ గ్రామం బృందావనం కాలనీలో 185 చ॥గ॥ (30x55.6) స్థలం అమ్మకం. సౌత్ వెస్ట్ 2 రోడ్స్ కార్నర్ గ @ 29 వేలు. 6281295697.

కాకినాడ రూరల్ కిరణ్ కంటి హాస్పిటల్ 2KM Way to పెనుమర్తి సోమరాజు అప్రూవల్ లే అవుట్ నందు ప్లాట్: 133, 202 గజాలు సౌత్‌ఫేసింగ్ గల ప్లాట్ అమ్మకంనకు కలదు. సంప్ర: 99635 54331.

PITAPURAM

PRATHIPADU

RAJAMAHENDRAVARAM CITY

RAJAMAHENDRAVARAM RURAL

RJY, కొంతమూరు హైవే దగ్గరలో ప్రకృతి వేదిక ఎదురుగా 28x45=140 చ॥గ॥ N/F స్థలం అమ్మకం. Cont: 81216 07429.

Rjy సమీపంలో జి.ఎస్.ఎల్.కి, ఆదికవి నన్నయ యూనివర్శిటీకి దగ్గరలో గల చక్రద్వారబంధం ఊరునందు ఇండ్లను ఆనుకుని Ruda అప్రూవ్డ్ లేఅవుట్‌నందు E/F 150 sq yds స్థలము అమ్మకం. 95150 53171.

TUNI

Tuni- 75 Cents Commercial Land (with compound wall) opposite D-MART Facing Highway, Ph- 9611600611, 9848582586

తుని రైల్వే స్టేషన్ దగ్గరలో సీతారామపురం, రామాలయం ఎదురుగా 234 చ॥గ॥లలో నిర్మించిన పెంకిటిల్లుతో సహా అమ్మకమునకు కలదు. Cont: 99122 08060.

GENERAL

కాకినాడ to కత్తిపూడి 216 నేషనల్ హైవేని ఆనుకుని కోకో ఫామ్స్ ఎదురుగా పవన్ కల్యాణ్ గారి ఇంటి దగ్గరలో అప్రూవ్డ్ లే-అవుట్ నందు తక్షణ వ్యాపార అభివృద్ధికి Highway Facing Plots & రెసిడెన్షియల్ Plots 96031 94449

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

LEASE/ RENT

GENERAL

Rajahmundry Mallayyapeta 4 Shops Road Facing Back Side Residential House and Open Site. Ph: 9676321644.

PROPERTY FOR SALE

GENERAL

పిఠాపురం రోడ్, పండూరు గ్రామం దగ్గర, గోర్స గ్రామం కొత్త రామాలయం ఎదురుగా ఉన్న 1.58 సెంట్లు (76.5 గజాలు, 1400 చ.అ.) స్వతంత్ర భవనం (గ్రౌండ్ ఫ్లోర్‌లో 4 షాపులు, ఫస్ట్ ఫ్లోర్‌లో 2 బెడ్‌రూమ్ ఇల్లు) ₹ 22 లక్షలకు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9666526914

LAND REQUIRED

GENERAL

Land/Building Required. 2Acrs of Land/Land with Building on Lease/Purchase basis suitable for Institutional use - Owners may Call: 94916 06933. Location preference Rjy.

TO LET

Independent Portion E/F 3BHK Portion 2200 sft. Fully Cupboards, Semi Furnished, Car Parking for Office/Guest House/ Families/Hostel. Rent 25k & E/F 2BHK, 1st Floor, 1000 sft. Bachelors/Family Rent 10k at H.No.70-2-162/2,Near Boat Club KKD. 62817 22458.

Kakinada Gaigolupadu Junction Main Road E/F 1200Sft, Fully Furnished, Interiors, A/C's C.C Cameras T.V 24Hrs.Water. ✆ 9676321644

రెసిడెన్స్ / కమర్షియల్
కాకినాడ ఆశ్రమ్ పబ్లిక్ స్కూల్ దగ్గర నారాయణ కాంప్లెక్స్‌లో 2nd ఫ్లోర్, 2BHK ఫ్లాట్ రెసిడెన్స్/ కమర్షియల్స్‌కు అద్దెకు కలదు. Rent Rs.9,000/-, No Lift ✆ 94909 00103

రాజమండ్రి గాంధీపురం పార్క్ దగ్గర శ్రీ రాఘవేంద్ర అపార్టుమెంట్ నందు 2nd ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.7, ...

TO-LET ... 70324 57777

COMMERCIAL

5 అంతస్తుల కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెకు ... 98486 04551

JOBS

Wanted Generator Marketing Sales Executives, Service Engineers and Freshers can also apply. Work Place: Kakinada Town. Local Candidates Preferable. Srivatsasa Energy Pvt Limited. Contact: 73309 18143 Mail ID: srivatsasaes@gmail.com

Tally Experienced Accountant Knowledge in GST& Internet Work in Accounts Office, RJY, Nr. Fort Gate, F/P Time. Con: 9908795068.

Wanted: Marketing Executive for a Reputed Textile Company Required: Degree Preferred. Skills: Fluent in Telugu,English& Hindi Must be willing to travel. Apply by:02-09-2026 Email: info@primetextiles.in WhatsApp:9392902241

Managers/Asst. Managers in Insurance Company is Above 40 yrs Salary 30K+ Others. Contact Cell: 90108 09384.

Wanted Computer Typist to work at Advocate Office at Ramaraopeta, Kakinada, Attractive Salary. ✆ 90599 69688, 8897872455

Wanted Godown Incharge and Commercial Bolero Driver, Good Salary. Contact Cell: 80080 34365, 96760 74365.

Wanted Super Speciality Hospital Rajahmundry MBA HR Female also preferable. Contact on: 80084 45544.

Wanted Kindergarten Teacher ★ Computer Operator cum Faculty ★ PET send CV's to: apspemhschool@gmail.com, Ph: 83740 04556, 3rd Bn., APSP E.M. High School, Commandant, 3rd Bn., APSP, Kakinada.

Sreedhars CCE, Rjy. Office Executive, Counsellors(F), Verbal Ability, Banking Awareness & Gen Studies (Bio. & Hist.) Faculty Contact Cell: 73372 75352, 9390575640.

Wanted 4-Autocad Designers/ Drafting Q: Civil Engg., Diploma/ B.Tech., Females only Cont. Cell: 93921 38942.

DEW FOAMS PRIVATE LIMITEDలో చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA 1-2 సం॥లు ...

WANTED ... SREE GOPAL AGENCIES ... WHATSAPP NO: 93937 89999

వాడపల్లి క్షేత్రంలో నేటి పూజలు

● వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 5 గంటలకు ప్రభాతసేవ, మేలుకొలుపు, వేంకటేశ్వర సహిత లక్ష్మీఐశ్వర్య హోమం, ద్రవిడ వేదపారాయణం, నివేదన, 6 గంటలకు గోపూజ, అష్టోత్తర నామార్చన పూజలు, దర్శనాలు ప్రారంభం. 11.30కు నిత్య కల్యాణం, 12 గంటలకు అర్చన. ● మధ్యాహ్నం ఒంటిగంట నుంచి విరామం. ● సాయంత్రం 4 నుంచి మళ్లీ దర్శనాలు ప్రారంభం, 6 గంటలకు అర్చన. ● రాత్రి 7.30 గంటలకు నైవేద్యం, 8 గంటలకు పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పండుగప్ప.. పది కిలోలబ్బా..!

కొత్తపల్లి, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేపల రేవులో వేటకు వెళ్లిన మత్స్యకారుడి వలకు పది కిలోల బరువున్న పండుగప్ప చేప చిక్కింది. బహిరంగ వేలం నిర్వహించగా ఓ మహిళ రూ.6 వేలకు కొనుగోలు చేశారు. వీటికి మార్కెట్లో మంచి డిమాండ్‌తోపాటు అత్యంత రుచికరమైన చేప ...

ధరవరలు

ఈ శ్రావణమాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో.. సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!

ఆర్యవైశ్య కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఆర్యవైశ్య కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, ఆర్యవైశ్య కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (30 ఆగస్టు 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9247528829 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

NOTE: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో
✦ ఒక నెల ప్రొఫైల్ హైలైటర్ (మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)
✦ అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్ట్‌లు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

RJYలో హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సెస్ కావలెను. Qly: GNM or BSC Nursing. 2. వాచ్‌మెన్/ సెక్యూరిటీ గార్డ్ కావలెను. ✆ 7674999906/09.

ఆఖరి అవకాశం ... SBI LIFE ... 73964 43330

FACULTY/ TEACHERS

Wanted Biology & English Teachers for High School. Qly: B.Ed. Submit Resume+ Demo at Cherukuri Vidyalayam, Main Road, Near Subramanyeswara Swamy Temple. Cont. Cell: 80086 68888, 88384 01353. E-Mail: hr@cherukurigroup.org

ప్రముఖ విద్యాసంస్థ, కాకినాడ శాంతినగర్‌లో హై స్కూల్‌లో హిందీ మరియు సోషల్ సబ్జెక్ట్స్ బోధించటకు టీచర్లు కావలెను. Cont: ✆ 95026 35557.

DRIVERS

కాకినాడలో పనిచేయుటకు అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. మంచి జీతం కలదు. Contact Cell: 73961 68423

ACCOUNTING

అకౌంటెంట్ GST IT రిటర్న్స్ వేయగలిగిన అకౌంటింగ్‌లో అనుభవం గలవారు నిడదవోలులో పనిచేయుటకు కావలెను. 94914 24477.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సర్వీసెస్ ...

గమనిక

aha@eenadu.in

ఆహా! .. ఏమి రుచి

పనీర్ రుచిగా ఉండటమే కాదు.. మంచి పోషకాహారం కూడా. దీంతో దమ్ పనీర్, చిల్లీ పనీర్ వంటి కూరలు, టిక్కా, పకోడీ, సమోసా లాంటి చిరుతిళ్లు, ఖీర్, సందేశ్ లాంటి స్వీట్లు.. ఇలా బోల్డన్ని రకాల వంటకాలు చేసుకోవచ్చు. మీ కోసం పనీర్‌తో కొన్ని ప్రత్యేక రెసిపీలు..

పనీర్‌తో పసందైన రుచులు

పనీర్ చమ్ చమ్

కావలసినవి: పనీర్- 250 గ్రా, కొబ్బరి తురుము- అర కప్పు, మైదా, రవ్వ- స్పూన్ చొప్పున, పంచదార- 2 కప్పులు, నీళ్లు- 5 కప్పులు, యాలకుల పొడి- అర స్పూన్, కుంకుమపువ్వు- కొద్దిగా, పాలు- 2 టేబుల్ స్పూన్లు, పిస్తా, బాదంపప్పు పలుకులు- 2 టేబుల్ స్పూన్ల చొప్పున

తయారీ: గోరువెచ్చని పాలలో కుంకుమపువ్వు వేసి నానబెట్టాలి. పనీర్‌ను తుంచి మెత్తగా గ్రైండ్ చేయాలి. అందులో మైదా, రవ్వ వేసి మళ్లీ మళ్లీ కలిపి.. మెత్తగా అయ్యాక.. కోలగా ఆకృతులు చేయాలి. వెడల్పాటి గిన్నెలో పంచదార, కొన్ని నీళ్లు, యాలకుల పొడి వేసి మరిగించాలి. ఈ పాకంలో పనీర్ చమ్ చమ్‌లు వేసి ఉడికించాలి. పావుగంట తర్వాత కుంకుమపువ్వు కలిపిన పాలు జతచేయాలి. మరో ఐదు నిమిషాలు ఉడికించి, సెగ తీసేయాలి. ఒక గంట అలా ఉంచితే.. పాకాన్ని పీల్చుకుంటాయి. ఇప్పుడు పాకం లోంచి తీసి.. కొబ్బరి తురుములో దొర్లించాలి. పైన సన్నగా తరిగిన డ్రైఫ్రూట్స్ చల్లితే.. నోరూరించే 'పనీర్ చమ్ చమ్' సిద్ధం.

బ్రెడ్ రోల్స్

కావలసినవి: పనీర్- 200 గ్రా, బ్రెడ్ స్లైసులు- 12, ఉల్లి తరుగు, కొత్తిమీర- గుప్పెడు, అల్లం తరుగు, పచ్చిమిర్చి ముద్ద, నిమ్మరసం- స్పూన్ చొప్పున, కారం, గరం మసాలా, మిరియాల పొడి, చాట్ మసాలా- అర స్పూన్ చొప్పున, ఉప్పు- తగినంత, మొక్కజొన్న పిండి- 2 టేబుల్ స్పూన్లు, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: వెడల్పాటి గిన్నెలో తురిమిన పనీర్, ఉల్లి, పచ్చిమిర్చి, అల్లం, కారం, గరం మసాలా, చాట్ మసాలా, మిరియాల పొడి, ఉప్పు, నిమ్మరసం, కొత్తిమీర వేసి కలపాలి. ఈ మిశ్రమంతో పొడవుగా రోల్స్ చేసుకోవాలి. మొక్కజొన్న పిండిలో రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కలిపి ఉంచాలి. బ్రెడ్ స్లైసుల అంచులను తొలగించాలి. ఒక్కో స్లైస్‌ను నీళ్లలో ముంచి, వెంటనే తీసేయాలి. దాని మధ్యలో పనీర్ ఫిల్లింగ్‌ను ఉంచి, చాపలా చుట్టి, అంచులను మూసేయాలి. వీటిని మొక్కజొన్న పిండిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయిస్తే.. 'పనీర్ బ్రెడ్ రోల్స్' రెడీ.

పనీర్ చీజ్ బాల్స్

కావలసినవి: పనీర్- 200 గ్రా, చీజ్- 100 గ్రా, ఉప్పు- రుచికి తగినంత, బంగాళదుంపలు- రెండు, మొక్కజొన్న పిండి- మూడు టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పౌడర్- అర కప్పు, పచ్చిమిర్చి- రెండు, కొత్తిమీర తరుగు- గుప్పెడు, అల్లం తురుము- స్పూన్, చాట్ మసాలా, కారం, మిరియాల పొడి, గరం మసాలా- అర స్పూన్ చొప్పున, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: ముందుగా పనీర్, చీజ్‌లను తురిమి సిద్ధంగా ఉంచాలి. బంగాళదుంపలను ఉడికించి, మెత్తగా మెదపాలి. అందులో పనీర్, పచ్చిమిర్చి, కొత్తిమీర, అల్లం తురుము, చాట్ మసాలా, కారం, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, ఒక స్పూన్ మొక్కజొన్న పిండి వేసి కలపాలి. ఈ మిశ్రమంతో చిన్న రొట్టెల్లా చేయాలి. వాటి మధ్యలో తగినంత చీజ్ ఉంచి, అంచులు మూసేసి, బంతిలా చేయాలి. మిగిలిన మొక్కజొన్న పిండిలో కొద్దిగా నీళ్లు పోసి కలపాలి. పనీర్ బాల్స్‌ను మొదట కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌లో ముంచి, తర్వాత బ్రెడ్ పొడిలో దొర్లించి, ఫ్రిజ్‌లో ఉంచాలి. పావుగంట తర్వాత కాగుతున్న నూనెలో వేయిస్తే సరిపోతుంది.

బ్యాచిలర్స్ కిచెన్

బ్రెడ్ బిర్యానీ చేసేశా!

ఆదివారం సాయంత్రం.. ఆకలి దంచేస్తోంది. బయటికెళ్లి తిందామంటే మా జేబుల్లో చిల్లర తప్ప పెద్ద నోట్లేమీ లేవు. ఫ్రిజ్ తెరిచి చూస్తే నాలుగు బ్రెడ్ ముక్కలు, కొంచెం పెరుగు ఉన్నాయంతే. 'వీటితో ఏం చేయగలంరా? ఇవాళ మనం ఆకలితో పోయేట్టే ఉన్నాం' రూమ్మేట్ పవన్ నిరాశగా అన్నాడు. 'బ్రెడ్ బజ్జీ చేద్దాం' అన్నాన్నేను. అందరి ముఖాలూ వెలిగిపోయాయి. వెంటనే రంగంలోకి దిగిపోయా. ముందుగా శనగపిండిలో కొంచెం నీళ్లు పోసి కలిపా. బ్రెడ్‌ని ముక్కలుగా కట్ చేసి పిండిలో ముంచి, నూనెలో వేశా. అవి ఎంచక్కా వేగుతుంటే.. నా రూమ్మేట్స్ ఆనందంతో ఈలలేశారు. 'ఆకలికి ఆగలేకపోతున్నా.. రెండు నా ప్లేటులో వేసెయ్‌రా!' అన్నాడు శేఖర్. 'ఆగు.. అసలు సినిమా ఇంకా ఉంది' అని.. మరో కడాయిలో ఉల్లి, మిర్చి, టొమాటో ముక్కలు, మసాలాలు వేసి గ్రేవీ తయారుచేశా. అందులో బ్రెడ్ బజ్జీలు వేసి, కొత్తిమీర చల్లి సెగ తీసేశా. అప్పటికే పవన్, శేఖర్ ప్లేట్లు పట్టుకొని రెడీగా ఉన్నారు. వేయగానే ఆబగా తిని.. 'టేస్ట్ అదిరిపోయిందిరా' అన్నారు. నా ఛాతీ ఉప్పొంగిపోయింది, నవ్వి కాలరెగరేశా. 'ఒరేయ్ షెఫ్పూ! నిన్నటి లాంటిదే మళ్లీ చేసిపెట్టరా' అంటూ మర్నాడు తయారయ్యారు. ఈసారి రెట్టించిన ఉత్సాహంతో.. మరింత వెరైటీగా బ్రెడ్‌తో బిర్యానీ చేశా. ఇక మావాళ్లు.. నన్ను పొగడ్తలతో ముంచేయడమే కాదు.. కాలేజీలోనూ నా గురించి గొప్పలు చెప్పారు. వాళ్లు నాకు 'బ్యాచిలర్ షెఫ్' అని బిరుదిచ్చేసి, మా రూమ్‌ని చాట్‌భండార్‌గా మార్చేశారు.

– కమలాకర్, కరీంనగర్

పాఠక వంట

సాయంత్రం వేళ వేడివేడి చిరుతిండి కావాలనిపిస్తుంది. అందుకోసం.. తరచూ తినే ఆలూ బజ్జీ, ఉల్లి పకోడీ లాంటివి కాకుండా కొంచెం భిన్నంగా ఉండాలంటే.. 'చామాకు వడలు' చేసేయండి. ఇవెంతో రుచిగా ఉండి, అందరికీ నచ్చేస్తాయి.

నోరూరించే చామాకు వడలు

పాఠక వంట

కావలసినవి: చామాకులు- 6, శనగపిండి- కప్పు, బియ్యప్పిండి- 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు- తగినంత, అల్లం వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు- స్పూన్ చొప్పున, నువ్వులు- 2 స్పూన్లు, ఇంగువ- చిటికెడు, నూనె- వేయించడానికి సరిపడా

తయారీ: చామాకులను కడిగి, తొడిమెలు తీసేయాలి. వెనుక భాగంలో ఎత్తుగా కనిపిస్తున్న మధ్యలోని ఈనెను చాకుతో కోసి.. చదునుగా ఉండేట్లు చేయాలి. ఆకులు మరీ పెద్దగా ఉంటే సగానికి తుంచాలి. శనగపిండిలో బియ్యప్పిండి, ఉప్పు, వెల్లుల్లి ముద్ద, కారం, జీలకర్ర, ధనియాల పొడులు, ఇంగువ వేసి.. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండి కలపాలి. పిండి గట్టిగా ఉండాలి. వెడల్పాటి పళ్లెంలో చామాకును ఉంచి.. తగినంత పిండిని సమంగా పూసి, నువ్వులు చల్లాలి. దాని మీద మరో ఆకు ఉంచి అలాగే చేయాలి. అలా ఒకదాని మీద ఒకటి చొప్పున అన్నీ అయ్యాక.. గట్టిగా చాపలా చుట్టాలి. ఈ రోల్స్‌ను సుమారు పావుగంట సేపు ఆవిరి మీద ఉడికించాలి. చల్లారాక.. ముక్కలుగా కట్‌చేసి.. కాగుతున్న నూనెలో బంగారు రంగులోకి మారే వరకూ వేయించాలి. అంతే.. నోరూరించే చిరుతిండి తయారైపోతుంది.

– సంగీతా మైస్కర్, హైదరాబాద్

గుడ్డు, చికెన్ కలయికతో తయారయ్యే ప్రొటీన్ చిప్స్ ఎంతో రుచిగా ఉంటాయి. సాధారణ పెనంపైనే సులువుగా, వేగంగా వీటిని చేసుకోవచ్చు. కరకరలాడే స్నాక్స్ ఇష్టపడేవారికి ఇది బెస్ట్ ఛాయిస్!

ఇంట్లోనే చికెన్ ప్రొటీన్ చిప్స్

షెఫ్ స్పెషల్

కావలసినవి: చికెన్ బ్రెస్ట్ పీస్- 300 గ్రా, గుడ్లు- 2, కారం, ఉల్లి, మిరియాల పొడులు- స్పూన్ చొప్పున, ఉప్పు- తగినంత, ఆలివ్ నూనె- 2 స్పూన్లు

తయారీ: చికెన్ ముక్కలను కడిగి, తడి లేకుండా తుడవాలి. వాటిని జార్‌లో వేసి.. గుడ్డుసొన, కారం, ఉప్పు, ఉల్లి, మిరియాల పొడులు జతచేసి మెత్తటి పేస్ట్‌లా అయ్యే వరకూ గ్రైండ్ చేయాలి. దాన్ని పైపింగ్ బ్యాగ్‌లోకి తీసుకోవాలి. స్టవ్ మీద దోశల పెనం వేడయ్యాక.. నూనె వేసి, పెనం అంతటా పరచుకునేలా చేయాలి. ఇప్పుడు చికెన్ మిశ్రమాన్ని సన్నగా, బలపాల్లా ఒత్తుకోవాలి. అంటే.. అవి చూడటానికి కుర్‌కురే స్టిక్స్‌లా ఉండాలి. మందంగా ఉంటే.. సరిగ్గా ఉడకవు, లోపల పచ్చిగా ఉంటుంది. కాబట్టి వీలైనంత సన్నగా ఒత్తుకోవాలి. వాటిని తక్కువ సెగ మీద అటూ ఇటూ కదిలిస్తూ.. బంగారు రంగులోకి మారే వరకూ ఉంచి, తీసేయాలి. ఇక కరకరలాడే, చికెన్ ప్రొటీన్ చిప్స్‌ను తిని ఆనందించడమే తరువాయి.

మజారే.. మటన్ కారంపొడి!

కూరలెన్ని ఉన్నా.. రోటిపచ్చడి, కారప్పొడుల స్థానం ప్రత్యేకమైంది. పల్లీకారం, నువ్వుల కారం లాంటివి కాకుండా.. మటన్ కారంపొడి ఉందనుకోండి.. మజా వస్తుంది కదూ! ఇంకెందుకాలస్యం.. చేసేయండి మరి.

కావలసినవి: బోన్‌లెస్ మటన్- పావు కిలో, ఎండుమిర్చి- 20 (కారం తక్కువ తినేవారు 2 తగ్గించవచ్చు), ధనియాలు- రెండు టేబుల్ స్పూన్లు, జీలకర్ర- టేబుల్ స్పూన్, మిరియాలు- అర స్పూన్, వెల్లుల్లి రెబ్బలు- 15, కరివేపాకు- రెండు రెమ్మలు, ఉప్పు - రుచికి తగినంత, పసుపు- పావు స్పూన్, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ: మాంసం ముక్కల్లో కొన్ని నీళ్లు, పసుపు, ఉప్పు జతచేసి కుక్కర్‌లో 5 విజిల్స్ వచ్చే వరకూ ఉడికించాలి. ఆవిరి పోయి, మూత తీశాక ముక్కల్లో నీరుంటే.. పూర్తిగా ఇగిరిపోయే వరకూ సన్న సెగ మీదుంచాలి. ఆ ముక్కలను నూనెలో వేయించాలి. ముక్కలు బాగా వేగి, ముదురు రంగులోకి మారితేనే కారంపొడి ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి.. ధనియాలు, జీలకర్ర, మిరియాలు, ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలను దోరగా వేయించి చల్లార్చుకోవాలి. ముందుగా ధనియాలు, జీలకర్ర, మిరియాలను గ్రైండ్ చేయాలి. అందులో ఎండుమిర్చి, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు చేర్చి పొడి చేయాలి. చివరగా ఉప్పు, మటన్ ముక్కలను జతచేసి, మిక్సీని ఆన్ చేస్తూ, ఆపుతూ.. కొంచెం బరకగా ఉండేలా గ్రైండ్ చేయాలి. అంతే.. ఎంతో రుచిగా ఉండే మటన్ కారంపొడి తయారైపోతుంది. దీన్ని తడి లేని డబ్బాలో భద్రపరిస్తే.. రెండు వారాలు నిల్వ ఉంటుంది.

– వెంకటలక్ష్మి, హైదరాబాద్

శ్రీవారి సేవలో డిప్యూటీ స్పీకర్

వాడపల్లి (ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరస్వామివారిని రాష్ట్ర ఉప సభాపతి రఘురామకృష్ణరాజు శనివారం దర్శించుకున్నారు. దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ సూర్యచక్రధరరావు, ఆర్డీవో జీవీ సత్యనారాయణ, తలుపులమ్మ ఆలయ ఈవో శివరామరాజు పాల్గొన్నారు. రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ ఏడు వారాల ప్రదక్షిణ శనివారం మాత్రమే చేయాలనేది లేదని, ఏరోజు చేసినా ఫలితం ఉంటుందన్నారు. శనివారమే చేయాలన్న భావనతో భక్తులు ఉండటం వల్ల ఆ రోజుల్లో రద్దీ ఏర్పడుతోందన్నారు.

రఘురామకృష్ణరాజుకు చిత్రపటం అందజేస్తున్న ఈవో, ఛైర్మన్

సిద్ధివినాయకస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

అయినవిల్లి, న్యూస్‌టుడే: సిద్ధివినాయకస్వామి ఆలయ అభివృద్ధికి ధర్మకర్తలి మండలి మరింత కృషి చేయాలని జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి, స్థానిక ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం అయినవిల్లి వినాయక సదన్‌లో జరిగిన ధర్మకర్తలి మండలి ఛైర్మన్ విళ్ల సూర్యనారాయణ (సూరయ్య కాపు), సభ్యుల అభినందన సభలో వారు పాల్గొన్నారు. ఛైర్మన్ సూర్యనారాయణ మాట్లాడుతూ స్వామి వారి దయతోనే సేవచేసే అవకాశం దక్కిందన్నారు. అనంతరం ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు. కొత్తపేట నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్, ఏఎంసీ ఛైర్మన్లు చిట్టూరి శ్రీనివాస్, పెనుమాల లక్ష్మి, కాపు, క్షత్రియ, కార్పొరేషన్ డైరెక్టర్లు సూదా బాబ్జి, సయ్యపురాజు సత్యనారాయణరాజు, పీఎసీఎస్ ఛైర్మన్లు విళ్ల గోపి, వర్రే శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ఛైర్మన్ సూర్యనారాయణ, ఎమ్మెల్యే సత్యనారాయణకు సత్కారం

న్యూస్‌టుడే – ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం

కీలక దారి.. విస్తరణ ఎప్పుడో మరి..?

▸ నిధుల కోసం ఎదురుచూపు

ఆత్రేయపురం మండలం వద్దిపర్రు నుంచి బొబ్బర్లంక మీదుగా రాజమహేంద్రవరం, నిడదవోలు, కొవ్వూరు పట్టణాలకు వెళ్లే కీలక దారి అది. రహదారి పక్కన రెండువైపులా తుప్పలతో కుంచించుకుపోయింది. ఒక వైపు పంట కాలువ, మరోవైపు మురుగు కాలువ ఉండడంతో వాహనాలు రహదారి అంచు దిగలేని పరిస్థితి. దీనికితోడు గోతులు ఉండటంతో రాకపోకలకు ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. విస్తరించాల్సిన అవసరమున్నా పాలకులు దృష్టి సారించడం లేదు.. వాడపల్లి వెంకన్న క్షేత్రానికి వెళ్లేందుకు ఈ రహదారి కీలకంగా మారింది. ప్రతి శనివారం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సింగిల్ రోడ్డు కావడంతో ఎదురెదురు వాహనాలు తప్పుకొనే క్రమంలో ఇక్కట్లు తప్పడం లేదు. పేరవరం, ఆత్రేయపురం రేవు, ఊబలంక, రావులపాలెం, పలివెల తదితర చోట్ల మలుపుల వద్ద ప్రమాదాలు చోటు చేసుకుని పలువురు మృత్యువాత పడ్డారు.

గుంతలు, తగినంత వెడల్పు లేని అమలాపురం-బొబ్బర్లంక రహదారి

ఆక్రమణలతో కుంచించుకుపోయి..

వచ్చే పుష్కరాల నాటికైనా రహదారి అభివృద్ధి చెందుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. పైపులైన్ల నిర్మాణం పేరిట రహదారులు తవ్వేస్తుండటంతో మరింత ఇబ్బంది ఎదురవుతోంది. రోడ్డుకు రెండువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి పది మీటర్ల వెడల్పున విస్తరిస్తే ప్రయోజనకరంగా ఉంటుంది. రోడ్లు, భవనాల శాఖ డీఈ రాజేంద్ర వద్ద ప్రస్తావించగా విస్తరణకు రూ.30 కోట్ల సీఆర్‌ఎఫ్ నిధుల కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్తే చర్యలు

ప్రయాణికులకు సూచనలు చేస్తున్న ఎంవీఐ శ్రీనివాస్

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని రావులపాలెం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఓలేటి శ్రీనివాస్ అన్నారు. శనివారం వాడపల్లికి అధిక సంఖ్యలో భక్తులు ఆటోల్లో తరలివెళ్తున్న నేపథ్యంలో రావులపాలెంలోని ఊబలంక వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఆటోల్లో డ్రైవర్ పక్కన కూర్చున్న భక్తులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గుడికి వెళుతున్న నేపథ్యంలో ప్రథమ తప్పుగా విడిచిపెడుతున్నామన్నారు. రికార్డులు సరిగ్గా లేని 8 ఆటోలపై కేసులు నమోదు చేశామని ఎంవీఐ చెప్పారు. తనిఖీల్లో అసిస్టెంట్ ఎంవీఐ షణ్ముఖశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తొమ్మిది ట్రావెల్స్ బస్సులపై కేసు

సరైన ధ్రువపత్రాలు లేకుండా నడుపుతున్న తొమ్మిది ట్రావెల్స్ బస్సులపై కేసు నమోదు చేసినట్లు జిల్లా రవాణా శాఖాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. రావులపాలెంలో జాతీయరహదారిపై శనివారం 31 ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. 9 బస్సులపై రూ.17,500 అపరాధ రుసుము విధించినట్లు డీటీవో తెలిపారు. అతివేగం, సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం తాగి నడపడం, కమర్షియల్ లగేజీతో ప్రయాణించే బస్సులపై కేసులు నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో రవాణా శాఖాధికారులు ఓలేటి శ్రీనివాస్, షణ్ముఖ శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం

అయినవిల్లి గ్రామం & మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

ఇ-టెండర్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలం ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం & గ్రామం, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంనకు భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొని తీసుకొని వెళ్ళు లైసెన్సు హక్కునకు ది.16-11-2026 నుండి ది.15-11-2027 వరకు 1 సంవత్సరము కాలపరిమితికి ది. 15-09-2026 మంగళవారం ఉ.గం.10.00లకు దేవస్థానం కార్యాలయం, అయినవిల్లి వద్ద దేవదాయ శాఖ అధికారులు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు సమక్షములో నిర్వహించుటకు ఇ-టెండర్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలంపాట కోరడమైనది. ఇ-టెండర్ దాఖలు చేసుకొనుటకు http://tender.apeprocurement.gov.in లాగిన్ అయి AP Endowments Department నందు Circle: Sri Vighneswara Swamy Temple, Inavilli నుండి టెండర్ షెడ్యూల్స్ పొందవచ్చును.

టెండర్ వివరములు	ధరావత్తు పాట	వివరములు
శ్రీ స్వామి వారికి భక్తులు సమర్పించిన కొబ్బరి చెక్కలు ప్రోగు చేసుకొని తీసుకొని వెళ్ళు లైసెన్సు హక్కునకు ది.16-11-2026 నుండి ది.15-11-2027 వరకు (1 సంవత్సరము)	5,00,000/-	బహిరంగ వేలం: ది.15/09/2026 ఉదయం గం.11.15లకు. బాక్స్ టెండర్ దాఖలు: ది.15-09-2026 ఉదయం గం.10.45లకు. బాక్స్ టెండర్ తెరచు సమయం: ది: 15-09-2026 ఉదయం గం.11.30లకు. ఇ-టెండర్: ది.29-08-2026 నుండి ప్రారంభం. ఇ-టెండర్ ఆఖరు తేది: ది.15-09-2026 ఉదయం 10.30ల వరకు. ఇ-టెండర్ తెరచు సమయం: ది.15-09-2026 మధ్యాహ్నం 12.00లకు.

ముఖ్య షరతులు: 1) ధరావత్తు (Tender Deposit) The Executive officer, Sri Vighneswara Swamy Temple, Ainavilli పేరున ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి D.D. తీసి జతపర్చవలెను. 2) టెండర్ షెడ్యూల్ ది.08-09-2026 నుండి ది.15-09-2026 వరకు దేవస్థాన కార్యాలయం పనిచేయు వేళలో రూ.500/- లు చెల్లించి పొందగలరు. 3) పూర్తి షరతులు కార్యాలయం నందు పొందవలెను. వివరములకు 9490225812/9491007474 4) ఇ-టెండర్ నందు పాల్గొనే టెండరుదారులు ధరఖాస్తు ధర రూ.500/- మరియు ధరావత్తు Online ద్వారా చెల్లించవచ్చును. ఇట్టి టెండరుదారులు సదరు రశీదుతో బహిరంగ వేలం నందు పాల్గొనవచ్చును.
తేది: 28/08/2026, స్థలం: అయినవిల్లి.

శ్రీ విళ్ళ సూర్యనారాయణ (సూరయ్య కాపు)
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

శ్రీ ముదునూరి సత్యనారాయణరాజు
సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి

పురస్కారాలు అందుకున్నవారితో జిల్లా విద్యాశాఖాధికారి షేక్ మహబూబ్ బాషా, సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీ తదితరులు

విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు.. క్రీడలపై ఆసక్తి పెంచి ఉత్తమంగా తీర్చిదిద్దడంలో వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ మహబూబ్ బాషా, సమగ్ర శిక్ష ఏపీసీ జి.మమ్మీ సూచించారు. జిల్లా స్పోర్ట్స్ ఎక్స్‌లెన్సీ పురస్కారాల ప్రదానోత్సవం ముమ్మిడివరం ఎయిమ్స్‌లోని సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. జి.వేమవరం, గొల్లవిల్లి, మోరి, చెముడులంక, బట్టేలంక జడ్పీ ఉన్నత పాఠశాలలు వీటికి ఎంపిక కాగా.. ఆయా పాఠశాలల వ్యాయామోపాధ్యాయులకు అందజేశారు. క్రీడల అభివృద్ధికి అంతా కృషిచేయాలని డీఈఓ సూచించారు. సీఎంఓ బి.సుబ్రహ్మణ్యం, జీసీడీవో ఏఎస్ఎస్ రమాదేవి, డీవైఈఓలు పాల్గొన్నారు.

కాపులు ఆర్థికంగా ఎదగాలి

పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థినితో సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: కాపు సామాజిక వర్గీయులు వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించి ఆర్థిక సాధికారత సాధించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సంఖ్యాపరంగా కాపులు బలంగా ఉన్నప్పటికీ ఆర్థికంగా వెనుకబడ్డారన్నారు. అమలాపురంలోని శ్రీసత్యనారాయణ గార్డెన్స్‌లో సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 'సమాఖ్య 2026 అంతర్జాతీయ కాపు వ్యాపార సంస్థల సమావేశం' శనివారం నిర్వహించారు. సమాఖ్య ప్రతినిధులు రత్నం, టీఎన్ రావు, దొరరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, బీవీసీ విద్యాసంస్థల అధిపతి బోణం సతీష్ అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వ్యాపారవేత్తల ఐక్యతే సమాజ ప్రగతికి మూలమన్నారు. పారిశ్రామికవేత్తలు ఒకే వేదికపైకి వచ్చి కాపు, తెలగ, బలిజ, మున్నూరు కాపు, తూర్పుకాపు ఉప కులాల వ్యాపారస్తులను ఏకం చేయడం శుభపరిణామన్నారు. యువత వ్యాపార రంగంలో నూతన అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 595 మార్కులు సాధించిన శిరిగినీడి రిషితకు రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో కల్వకొలను తాతాజీ, నల్లా శ్రీధర్, యేడిద శ్రీను, ఆకుల రామకృష్ణ, బండిగుప్తాపు పాండురంగ, ఆంజనేయులు పాల్గొన్నారు.

అదరగొట్టారు.. ఛాంపియన్లుగా నిలిచారు

ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, తిరుపతి క్రీడలు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు వైభవంగా ముగిశాయి. శనివారం కబడ్డీ, హాకీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్ క్రీడల ఫైనల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొల్లు రవీంద్ర, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్, తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు బహుమతులు అందజేశారు.

బాస్కెట్‌బాల్ అండర్-17 బాలికల విభాగంలో మొదటి స్థానం సాధించిన కోనసీమ జట్టు

మద్యం తాగి ఘర్షణ.. పరస్పరం దాడులు

మాట్లాడుతున్న నాగు

కొత్తపేట, న్యూస్‌టుడే: మద్యం తాగిన ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుని పరస్పరం దాడులు చేసుకున్న ఘటన కొత్తపేట మండలం మోడేకుర్రు గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన యాళ్ల నాగు, యాండ్ర కోటేశ్వరరావు మోడేకుర్రు వద్ద ఖాళీ స్థలంలో కలసి మద్యం తాగిన మత్తులో గొడవ పడ్డారు. నాగు చెవి తెగడంతో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వెళ్లిపోయారు. అనంతరం ఇద్దరూ కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేంద్ర తెలిపారు.

గడ్డిమందు తాగిన రౌడీషీటర్ నాగు

ఈ కేసు విషయమై శనివారం ఉదయం యాళ్ల నాగును విచారణ కోసం ఎస్సై స్టేషన్‌కు పిలిచారు. ఇంటికి వెళ్లిన నాగు సాయంత్రం గడ్డి మందు తాగాడు. బంధువులు గుర్తించి కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు పరీక్షలు చేసి మెరుగైన వైద్యం కోసం అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాను చనిపోతే కొత్తపేట ఎస్సై సురేంద్ర కారణమని యాళ్ల నాగు ఆరోపించారు. గతంలో నమోదైన కేసులపై రౌడీషీటర్‌గా ఉన్న తనను విచారణ నిమిత్తం స్టేషన్‌కు రమ్మని ఎస్సై ఇబ్బంది పెడుతున్నారని, కేసు విచారణకు పలుమార్లు ఇంటికి వస్తూ, ఫోన్లు చేస్తూ దుర్భాషలాడుతున్నారని తెలిపారు. తనను చిత్రహింసలకు గురిచేస్తున్నారని, అందువల్లే ఆందోళనకు గురై గడ్డి మందు తాగానన్నారు. ఈ విషయమై సీఐ విద్యాసాగర్‌ను వివరణ అడగ్గా, నిందితుడు నాగుపై గతంలో 23 కేసులు నమోదయ్యాయని, విచారణ నిమిత్తం స్టేషనుకు పిలిపించడం సాధారణమన్నారు. అతడు చెబుతున్న మాటలు నిరాధారమైనవని, వాస్తవం కాదన్నారు.

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

(c) eenadu

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

డిప్యూటీ స్పీకర్‌కు ఘన స్వాగతం

స్పీకర్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుకు శనివారం రావులపాలెంలో తెదేపా శ్రేణులు ఘన స్వాగతం పలికారు. స్థానిక తెదేపా క్యాంపు కార్యాలయంలో స్పీకర్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలువూరి సతీష్‌రాజు తదితరులు సత్కరించారు.

మందేశ్వరుని ఒక్కరోజు ఆదాయం రూ.2.28 లక్షలు

కొత్తపేట, న్యూస్‌టుడే: మందపల్లిలో వేంచేసియున్న మందేశ్వరుని ఆలయంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పలు అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యక్షపూజల ద్వారా రూ.1,02,380, పరోక్షపూజల ద్వారా రూ.1,08,900, అన్నప్రసాద విరాళాలు రూ.17,204 మొత్తం రూ.2,28,484 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

అభిషేకాలలో పాల్గొన్న భక్తులు

మనోహర రూపం.. భక్తుల తన్మయత్వం

వేంకటేశ్వరుడు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి దివ్యక్షేత్రం శనివారం భక్తజన సంద్రమైంది. ఏడు శనివారాల నోము ప్రదక్షిణ చేసే భక్తులతో మాడ వీధులు నిండిపోయాయి. చందన స్వరూపుడు వేంకటేశ్వరుడు నయనానందకరంగా దర్శనమిచ్చారు. వేకువ జామున 3 గంటలకు సుప్రభాతసేవ, తోమాలసేవ అనంతరం ప్రారంభమైన దర్శనాలు రాత్రి 9 గంటల వరకు కొనసాగాయి. ఆలయ పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. ఏర్పాట్లను దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు పర్యవేక్షించారు.

పాఠశాలకు రంగులు వితరణ

సఖినేటిపల్లి : సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపల్లిపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 2006-07 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రంగులు (పెయింట్స్) వితరణ చేశారు. తాము చదువుకున్న పాఠశాల భవనాలు సుందరంగా కనిపించాలనే ఉద్దేశంతో వీటిని అందించామని, మరిన్ని సహాయాలు కల్పిస్తామని తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

డ్రెయిన్లు అస్తవ్యస్తం.. ముంపుతో దిగ్బంధం

న్యూస్‌టుడే, మామిడికుదురు

వైనతేయ నది సముద్రంలో కలిసే చోట గోగన్నమఠం, ముత్యాలపాలెంలో ఉన్న డ్రెయిన్లు అస్తవ్యస్తంగా మారాయి. ఏళ్ల కాలంగా నెలకొన్న సమస్య మరింత జటిలమైనా పరిష్కారం దిశగా కార్యాచరణ లేకపోవడంతో ముంపునీరు తరచూ పోటెత్తుతోంది. సమీపంలోని కొబ్బరి తోటలు, తాగునీటి, ఆక్వా చెరువులు సహా ఇళ్ల చుట్టూ నీరు చేరుతోంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు, ప్రజలు విన్నవిస్తున్నారు.

ఉప్పునీరు పోటెత్తి..

గోగన్నమఠం-కరవాక మధ్య ఉన్న శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఇక్కడే నదిలో కలుస్తుంది. ఇందులో నీరు పోటెత్తినప్పుడు, భారీ వర్షాల సమయంలో రెవెన్యూ డ్రెయిన్ ముంపు బారిన పడుతోంది. దాదాపు కిలోమీటరు మేర ఉప్పు నీరు ఆక్రమించడంతో 220 ఎకరాల్లోని కొబ్బరి తోటలు క్రమంగా నిస్సారంగా మారుతున్నాయి. 160 ఎకరాల్లోని ఆక్వా చెరువులకు ముప్పు వాటిల్లుతోంది. ముత్యాలపాలెంలో 180 కుటుంబాలు ఉంటున్న ఇళ్ల వరకు దీని తాకిడి ఉండడంతో ఆందోళన చెందుతున్నారు. స్థానికంగా 900 మంది ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే సమగ్ర రక్షిత మంచినీటి ప్రాజెక్టులోని చెరువు కలుషితమవుతోంది. సముద్రం నుంచి వచ్చే పోటు, ముంపు నీరు ఇందులోకి రాకుండా ముత్యాలపాలెం రెవెన్యూ డ్రెయిన్ ముఖద్వారం వద్ద అవుట్‌ఫాల్ స్లూయిస్ నిర్మించాలని ఏళ్ల కాలంగా స్థానికులు విన్నవిస్తున్నారు. దీనికి సుమారు రూ.10 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసినా ప్రతిపాదన దశలోనే నిలిచిపోవడంతో ఆవేదన చెందుతున్నారు. స్థానికంగా రహదారి మధ్యలో ఉన్న మైనర్ డ్రెయిన్‌లోనూ శిథిల కల్వర్టు వద్ద తూరలు మూసుకుపోవడంతో ముంపు నీటి సమస్య ఇబ్బందికరంగా మారుతోంది. తూరలు ఛిద్రంగా మారడం, రెండు వైపులా రక్షణ గోడలు విరిగి పోవడంతో పారుదల స్తంభించిపోతోంది. ఈ సమస్య పరిష్కరించి దిగువ చర్యలు చేపట్టాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

గోగన్నమఠంలో స్లూయిస్ నిర్మించాల్సిన రెవెన్యూ డ్రెయిన్

ప్రతిపాదనలు పంపిస్తాం..

స్థానికంగా రెవెన్యూ డ్రెయిన్‌పై స్లూయిస్ నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతాం. పోటునీరు వల్ల ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం. స్థానికంగా మైనర్ డ్రెయిన్‌పై ఉన్న శిథిల కల్వర్టు పరిశీలించి మురుగునీటి పారుదలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - ఆనంద్‌కిరణ్, ఏఈఈ, డ్రెయిన్స్

రైల్వే లైన్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి కోనసీమ ప్రజల దశాబ్దాల కల నెరవేర్చాలని రైల్వే సాధన సమితి ప్రతినిధులు కోరారు. శనివారం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. 2002లో లోక్‌సభ మాజీ స్పీకర్ దివంగత బాలయోగి దీనిని ప్రతిపాదించారని, 24 ఏళ్లయినా ముందుకు కదలడం లేదన్నారు. కోర్టు అడ్డంకులు తొలగినా, కేంద్రం నిధులు కేటాయించినా పనులు నత్తనడకన జరుగుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు దీనిపై పూర్తిగా దృష్టిపెట్టి కార్యాచరణ చేయాలని కోరారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

బాలబాలాజీ నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

మామిడికుదురు, న్యూస్‌టుడే: బాలతిరుపతి అప్పనపల్లి బాలబాలాజీ స్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన ట్రస్టుకు పిఠాపురం విజయదుర్గాదేవి, ఉమామహేశ్వరం దంపతులు, కుటుంబ సభ్యులు రూ.2,50,001 విరాళాన్ని శనివారం సమర్పించారు. స్వామివారి చిత్రపటాన్ని ఆలయ ఏసీ ఎం.రాంబాబురెడ్డి అందజేశారు. మాజీ సర్పంచి శివనారాయణ పాల్గొన్నారు.

దాతలు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఏసీ రాంబాబురెడ్డి

● అప్పనపల్లి బాలబాలాజీస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన ట్రస్టుకు అమలాపురానికి చెందిన సుంకర నాగవెంకటసత్యనారాయణ, ఆదిలక్ష్మీకనకదుర్గ దంపతులు, కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళాన్ని శనివారం సమర్పించారు.

● మగటపల్లిలో రామాలయ పునర్నిర్మాణానికి నామన ఫౌండేషన్ ద్వారా జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు రూ.2 లక్షలు విరాళాన్ని కమిటీ నిర్వాహకులకు శనివారం అందజేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందిస్తున్న రాంబాబు

అయినవిల్లి : సిద్ధివినాయకస్వామి ఆలయంలో అన్నదాన ట్రస్టుకు రాజమహేంద్రవరానికి చెందిన మార్ని వెంకటశివదుర్గప్రసాద్ కుటుంబ సభ్యులు రూ. 1,00,116 విరాళాన్ని శనివారం ఆలయ అధికారులకు అందజేశారు.

ఓడలరేవు మత్స్యకారులను సత్కరిస్తున్న కమిషనర్ రమాశంకర్‌నాయక్

సామర్థ్యం ఆధారంగానే బోట్లకు అనుమతి

● సముద్రంలోకి వెళ్లే ప్రతి పడవకు ధ్రువీకరణ తప్పనిసరి

అల్లవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏడు ఫిషింగ్ ల్యాండ్ సెంటర్ల నుంచి సముద్రంలోకి వేటకు వెళ్లే ప్రతి బోటు సామర్థ్యాన్ని ధ్రువీకరించిన తర్వాత మాత్రమే అనుమతించనున్నట్లు రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన ఓడలరేవులో పర్యటించారు. సముద్రంలో చిక్కుకుని శుక్రవారం గ్రామానికి చేరిన మత్స్యకారులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వేట సాగిస్తున్న ప్రతి బోటుకు ట్రాన్స్‌పాండర్ కచ్చితంగా ఏర్పాటు చేసుకుని, దీనిని ఆన్‌లోనే ఉంచుకోవాలన్నారు. వేటకు వెళ్లే ముందు మత్స్యకారులు తమ భార్యా పిల్లలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇకపై ప్రతి ల్యాడింగ్ సెంటర్‌లో సాగర్ మిత్రలు వేటకు వెళ్లే బోట్ల సమగ్ర వివరాలు కచ్చితంగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లకు చేరిన మత్స్యకారులను సముద్రంలో ఏవిధంగా ఇబ్బందులు పడ్డారు, వారు ఎన్నాళ్ల నుంచి వేట సాగిస్తున్నారు, బోటు ఇంజిన్ సామర్థ్యం, సముద్రంలో వేట వారికి అలవాటు ఉందా? లేదా? అనే ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

మలికిపురం డిగ్రీ కళాశాలలో తెలుగుతల్లికి పూలమాల..

గంగలకుర్రు అగ్రహారం ఉన్నత పాఠశాలలో..

మామిడికుదురులో విజేతలకు బహుమతులు

ఘనంగా మాతృభాషా దినోత్సవం

పి.గన్నవరం, మలికిపురం, మామిడికుదురు, అంబాజీపేట, ఆలమూరు, సఖినేటిపల్లి, అయినవిల్లి, న్యూస్‌టుడే: మాతృభాషా దినోత్సవాన్ని రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో శనివారం వైభవంగా నిర్వహించారు. తెలుగు భాష వికాసానికి కృషిచేసిన గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. గిడుగు రామ్మూర్తి పంతులుపై విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, తెలుగు వైభవాన్ని చాటే గీతాలాపనలు ఆకట్టుకున్నాయి. తెలుగు భాషను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. వ్యాసరచన, వక్తృత్వం, పద్య పఠన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఆలమూరులో బాలమందిరం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కథల పోటీల విజేతలకు నగదు బహుమతి అందజేశారు. కళాశాల విద్యార్థిని అమలాపురపు భువన కవితాగానం అలరించింది. మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు దాత నయినాల తమ్మారావు రూ.25 వేలు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో నూజివీడు ట్రిపుల్ ఐటీ సహాయ ఆచార్యులు డాక్టర్ జడ సుబ్బారావు పాల్గొన్నారు. ● అంబాజీపేట, సఖినేటిపల్లి, అయినవిల్లి మండలాల్లోని పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు.

ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలతో కథల పోటీ విజేతలకు సత్కారం

పి.గన్నవరంలో లఘునాటిక ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

మలికిపురం, న్యూస్‌టుడే: మండలంలోని గొల్లపాలెం విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో పనుల నిమిత్తం సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కె.రాంబాబు, ఏఈ బి.ప్రసాద్ తెలిపారు. గొల్లపాలెం, కరవాక, తూర్పుపాలెం, కేశనపల్లి, పడమటిపాలెం, గుబ్బలపాలెం, గూడపల్లి, జి.పల్లిపాలెం గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

శిథిల కట్టడం.. తొలగించకుంటే ప్రమాదం

ఆత్రేయపురం మండలం మెర్లపాలెం శివారు కొత్తపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల చెంతన ఉన్న అంగన్‌వాడీ కేంద్రం పాత భవనాన్ని తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెంతనే ఉన్న పాఠశాల విద్యార్థులు ఒక్కోసారి అక్కడకు వచ్చి ఆటలాడుతుంటారు. పైనుంచి సిమెంటు పెంకులు ఊడి పడుతుండటంతో ప్రమాదకరంగా ఉంది. ఈ విషయాన్ని ఎంపీడీవో రాజు వద్ద ప్రస్తావించగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఆత్రేయపురం

వర్షం వస్తే ముంపే..

అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో బాలాత్రిపురసుందరీ సమేత రాఘవేశ్వరస్వామి ఆలయం వద్ద వర్షంనీరు నిలిచిపోయింది. శివాలయం ద్వారం వద్ద నీరు ఉండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. జోరుగా వర్షం కురిసిన ప్రతిసారీ ముంపు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరు నిలిచిపోకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అంబాజీపేట

పారుదలకు అవరోధం.. చర్యలు శూన్యం

మామిడికుదురు కల్వర్టుకు సమీపంలో పంట కాలువ మధ్యలో ఉన్న తాగునీటిని సరఫరా చేసే ప్రధాన ఇనుప గొట్టం సాగునీటి పారుదలకు అవరోధంగా మారినా దానిని మార్పు చేయడంలో చర్యలు కొరవడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి పారుదల నెమ్మదించడంతో పాటు చెత్తకుప్పలు, ఇతర వ్యర్థాలు ఇక్కడే నిలిచిపోయి దుర్వాసన వ్యాపిస్తోందని మండిపడుతున్నారు. ఈ విషయాన్ని సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జయశ్రీ దృష్టికి తీసుకువెళ్లగా అక్కడి పైపును మార్పు చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

అంబాజీపేట : ప్రభుత్వం రెండేళ్ల కాలంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని పి.గన్నవరం నియోజకవర్గ తెదేపా కోకన్వీనర్ దాసరి వీరవెంకటసత్యనారాయణ అన్నారు. పుల్లేటికుర్రులో శనివారం ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కరపత్రాలు పంచి ఇప్పటివరకు ప్రజలకు జరిగిన మేలును వివరించారు. తెదేపా నాయకుడు కత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలో ప్రతిభ

మలికిపురం, న్యూస్‌టుడే: శాప్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అండర్ 23 బ్యాడ్మింటన్ సింగిల్స్ విభాగంలో మలికిపురం గ్రామానికి చెందిన **యాండ్ర నందకిషోర్‌విజయ్‌రామ్** విజయం సాధించాడు. ఈ విషయాన్ని అతడి తండ్రి, రామేశ్వరం పాఠశాలలో ఉపాధ్యాయుడు సాయిరామ్ శనివారం స్థానిక విలేకర్లకు తెలిపారు. అమలాపురంలోని బాలయోగి స్టేడియంలో ఇటీవల జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విజయ్‌రామ్ విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తిరుపతిలో 24 నుంచి 27 వరకు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజేతగా నిలిచాడు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: సఖినేటిపల్లి మండలం మోరి, మోరిపోడు గ్రామాలకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లాలో కారు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. విద్యార్థులు నాగిరెడ్డి దుశ్యంత్, పోతుల లక్ష్మీభాను కుటుంబాలను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శనివారం పరామర్శించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పెదకాపు, ఫణికుమార్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్

దాడి ఘటనపై పారిశుద్ధ్య కార్మికుల నిరసన

మలికిపురం, న్యూస్‌టుడే: తమపై హోటల్ కార్మికుడు దౌర్జన్యం చేశాడంటూ మలికిపురం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది శనివారం విధులను బహిష్కరించారు. స్థానిక వెంకటనారాయణ సినిమాహాలు సమీపంలోని ఓ హోటల్ కార్మికుడు, పంచాయతీ సిబ్బంది మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా.. అడగడానికి వెళ్లిన పారిశుద్ధ్య కార్మికులపై అతడు దౌర్జన్యం చేసి గాయపరిచాడు. వారు మలికిపురం పోలీసు స్టేషనులో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు హోటల్ కార్మికుడు, యజమానిని స్టేషనుకు తీసుకువెళ్లి అనంతరం వదిలేశారు. దీనిపై పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మలికిపురం ఎస్సై ఎం.మోహన్‌కుమార్‌ను వివరణ కోరగా హోటల్ కార్మికుడు దురుసు ప్రవర్తనను తప్పుపడుతూ అతడికి కౌన్సెలింగ్ ఇచ్చానన్నారు. పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడి సమస్యను పరిష్కరించనున్నట్లు చెప్పారు. చెత్త సేకరణకు వెళ్లిన తమ సిబ్బందిపై దౌర్జన్యం చేయడం సరికాదని కార్యదర్శి తాడి ఏసుబాబు అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధులను బహిష్కరించడంతో గ్రామంలో చెత్త పేరుకుపోతోంది.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఏబీ రాష్ట్రీయ రహదారిలో ఉచ్చిలి, వద్దిపర్రు గ్రామాల మధ్య శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఊబలంకకు చెందిన అల్యూమినియం పాత్రల వ్యాపారులు ఇద్దరు రాజమహేంద్రవరం వైపు ఆటోలో వెళ్తుండగా మరో ఆటో ఢీకొంది. ఒక ఆటో బొబ్బర్లంక ప్రధాన కాలువ వైపు తుప్పల్లోకి దూసుకెళ్లి ఆగిపోయింది. క్షతగాత్రులు రావులపాలెంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

క్రీడాకారులకు బహుమతులు

శివకోటిలో పతకాలు సాధించిన జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

కొత్తపేటలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ క్రీడాదినోత్సవాన్ని రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబాజీపేటలో హాకీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పతకాలు, బహుమతులు అందజేశారు. అంబాజీపేట, రాజోలు, పి.గన్నవరం, ఆలమూరు, మామిడికుదురు, సఖినేటిపల్లి, కొత్తపేట,

అంబాజీపేట ఉన్నత పాఠశాలలో ప్రతిభ చూపిన హాకీ క్రీడాకారులు

రావులపాలెంలో క్రీడాకారులకు ధ్రువపత్రాలు..

అంతర్వేదికరలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళి

టెట్ అర్హత మార్కులు తగ్గించాలి

మామిడికుదురులో నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: టెట్‌కు సంబంధించిన అర్హత మార్కులు తగ్గించాలని, పరీక్షలు ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబరు 3న జరిగే 'చలో విజయవాడ' గోడ ప్రతులను ఆవిష్కరించి, నినాదాలు చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న సబ్జెక్టుల్లోనే పరీక్ష నిర్వహించాలన్నారు. జిల్లా కోశాధికారి సీహెచ్ కేశవరావు, మండల అధ్యక్షుడు జి.నాగేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సెలర్ కె.అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ ఇంట్లో చోరీ.. నిందితుడి అరెస్ట్

● బంగారు ఆభరణాలు, వెండి వస్తువుల స్వాధీనం

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట ఆర్ఎస్ నగర్‌లో నివసిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఇంట్లో జరిగిన చోరీ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రూ.25 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జి.సురేంద్ర తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో పనిచేసే హెడ్‌కానిస్టేబుల్ చెల్లిబోయిన రాంబాబు ఈ నెల 18న భార్యతో కలిసి వైద్య పరీక్షల కోసం హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్లి 20న ఉదయం 8 గంటల సమయంలో తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపు తాళం పగులగొట్టి ఉందన్నారు. లోపల బీరువాలో సుమారు 23 కాసుల బంగారం, 880 గ్రాముల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారన్నారు. రాంబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. నిందితుడు పశ్చిమ గోదావరి జిల్లా తణుకుకు చెందిన నగరపు ఈశ్వరరావు అలియాస్ సింగనపూడి ఈశ్వరరావును గురువారం పలివెల వంతెన వద్ద అరెస్టు చేసి సుమారు రూ.25 లక్షల విలువైన సొత్తు, ద్విచక్ర వాహనం, రెండు ఇనుప రాడ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారని చెప్పారు.

గల్లంతైన దంపతుల్లో భర్త మృతదేహం లభ్యం

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం చించినాడ వంతెన పైనుంచి ఈ నెల 27న గోదావరిలో దూకి గల్లంతైన దంపతుల్లో భర్త ధనసాయికృష్ణ మృతదేహాన్ని అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి సమీపంలో శనివారం గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అతడి భార్య శిరీష ఆచూకీ లభించకపోవడంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు నదిలో గాలిస్తున్నాయని ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు.

పవన్‌కల్యాణ్ జన్మదిన వేడుకల విజయవంతానికి పిలుపు

నోకేష్‌ను సత్కరిస్తున్న జనసేన నాయకులు

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను వచ్చే నెల 2న ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర జలవనరుల కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు మహిపాల తాతాజీ, కొర్లపాటి గోపి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కొర్లపాటివారిపాలెంలో సామాజిక భవనం వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి మండల జనసేన అధ్యక్షుడు దొమ్మేటి సాయికృష్ణ అధ్యక్షత వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మోగాఫోర్స్ కోకన్వీనర్‌గా నియమితులైన మంచాల నోకేష్‌ను సత్కరించారు. సొసైటీ అధ్యక్షుడు అల్లాడ రవి, సుంకర బాలాజీ, వంగా చిన్నా, అడపా బాబ్జి, పేరాబత్తుల పెద్దసుబ్బరాజు, వీరా సతీష్, సుంకర నాయుడు పాల్గొన్నారు.

సేవాదృక్పథంతో వేడుకలు నిర్వహించుకోవాలి

రాజోలు, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 2న నిర్వహించే ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ వి.సురేష్‌బాబు సూచించారు. రాజోలులో శనివారం అభిమానులు, నాయకులతో సమావేశమయ్యారు. వేడుకలను సేవా దృక్పథంతో నిర్వహించుకోవాలన్నారు. సైలెన్సర్లు తీసి వాహనాలు నడపరాదన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. తాలూకా చిరంజీవి సేవాసమితి అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, మండల జనసేన అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, మెగా యూత్‌ఫోర్స్ జిల్లా సంయుక్త కన్వీనర్ కోళ్ల బాబి, రాజోలు, సఖినేటిపల్లి ఎస్సైలు మల్లికార్జునరావు, దుర్గాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ సభ్యుల వాకౌట్

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలులో శనివారం ఏర్పాటు చేసిన మండల పరిషత్ చివరి సమావేశాన్ని ప్రతిపక్షంతోపాటు అధికార పక్షం ఎంపీటీసీ సభ్యులు వాకౌట్ చేశారు. సమావేశం ప్రారంభం కానున్న సమయంలో సభ్యులంతా బయటకు వెళ్లిపోయారు. గత 36 నెలలుగా తమకు గౌరవ వేతనం ఇవ్వలేదని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా సమావేశాన్ని బహిష్కరించినట్లు తెలిపారు. దీనిపై ఎంపీడీవో వెంకటేశ్వరరావును వివరణ కోరగా, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వారం రోజుల్లో మళ్లీ సమావేశం నిర్వహిస్తామన్నారు.

(c) eenadu

అమలాపురం
• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

ఫలితాలపై దృష్టి పెట్టాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదల, విద్యార్థుల అభ్యసన ఫలితాల పెంపుపై ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.మమ్మి సూచించారు. అమలాపురం కామనగరువు జడ్పీ పాఠశాలలో మండల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోధన, అభ్యసన ప్రక్రియను మరింత సమర్థంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి.సుబ్రహ్మణ్యం, మండల విద్యాశాఖాధికారి ఎస్.దుర్గాదేవి, హెచ్‌ఎం చక్రధరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మండేశ్వరుని ఆదాయం రూ.2.28 లక్షలు

కొత్తపేట, న్యూస్‌టుడే: మందపల్లో శనివారం రూ.2.28 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో దారపురెడ్డి సురేష్‌బాబు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అప్పనపల్లి అన్నదాన ట్రస్టుకు విరాళం

దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఆలయ అధికారులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: అప్పనపల్లి బాలబాలాజీస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన ట్రస్టుకు అమలాపురానికి చెందిన సుంకర నాగవెంకటసత్యనారాయణ, ఆదిలక్ష్మికనకదుర్గ దంపతులు, కుటుంబ సభ్యులు రూ.1,00,116 విరాళాన్ని శనివారం సమర్పించారు. దర్శనానంతరం అర్చకులు వేదాశీర్వచనంతో ఆశీర్వదించారు. ఆలయ ఏసీ రాంబాబురెడ్డి దాత కుటుంబానికి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

అమలాపురం గండువీధిలో రోడ్డుపై చెత్తను తొలగిస్తున్న సిబ్బంది

సమస్య: గండువీధిలో రోడ్డుపై చెత్త వేయడంతో దోమలు ఎక్కువై ఇబ్బంది పడుతున్నాం. -రాజ్, స్థానికుడు

సమస్య: వెల్లావారి అగ్రహారం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ఎదురుగా చెట్లవ్యర్థాలు తీయకపోవడంతో క్రిమికీటకాలు పెరిగిపోయాయి. - అనిల్, స్థానికుడు

సమస్య: కార్మికనగర్‌కు వెళ్లేదారిలో మురుగుకాలువలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. -బాలకృష్ణ, స్థానికుడు.

సమస్య: గడియారస్తంభం రోడ్డు దుమ్ము, ధూళితో నిండి అపరిశుభ్రంగా తయారైంది. -శ్యామ్‌బాబు, వ్యాపారి

సమస్య: సినిమారోడ్డులో రహదారిలో డివైడర్ పక్కన మట్టివ్యర్థాలు పేరుకుపోయాయి. -పండు, వ్యాపారి

పరిష్కారం: పట్టణంలో గండువీధి, వెల్లావారి అగ్రహారం, కార్మికనగర్, గడియారస్తంభం, సినిమారోడ్డులలో సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

వాలీబాల్ వాకిలి.. గొల్లవిల్లి

❑ పోటీలకు.. క్రీడాకారులకు వేదిక

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి పేరు చెప్పగానే.. వాలీబాల్ క్రీడ గుర్తుకొస్తుంది. గ్రామంలో ఏటా వాలీబాల్ పోటీలు నిర్వహిస్తుంటారు. ఇక్కడి విద్యార్థులు, గ్రామస్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు వాలీబాల్ అంటే ఎంతో ఆసక్తి. జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ క్రీడలో ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణిస్తున్నారు.

గొల్లవిల్లి మైదానంలో తలపడుతున్న క్రీడాకారులు

పోటీల పరంపర

అయిదేళ్ల క్రితం గ్రామానికి చెందిన మట్టపర్తి లోకేష్ జాతీయ స్థాయి జట్టులో ఆడి గ్రామానికి గుర్తింపు తెచ్చారు. 1989లో తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ఇక్కడ వాలీబాల్ పోటీలు నిర్వహించి శుభారంభం పలికారు. అనంతరం 2000లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. అనంతరం 2017లో ఎన్వీఆర్ వాలీబాల్ అసోసియేషన్ పేరుతో జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించి వరుసగా నాలుగేళ్లు నిర్వహించి దేశవ్యాప్త గుర్తింపు పొందారు. కొంతకాలం విరామం తర్వాత 2025 నుంచి అఖిల శ్రీరంగయ్య నేషనల్ వాలీబాల్ టోర్నమెంట్ పేరుతో రెండేళ్లుగా జాతీయ స్థాయి మహిళ, పురుషుల వాలీబాల్ పోటీలు నిర్వహిస్తూ గ్రామం క్రీడాభిమానుల్లో కీర్తిప్రతిష్ఠలు తెచ్చారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదుల సంఖ్యలో జిల్లా, రాష్ట్ర స్థాయి జట్లకు ఎంపికయ్యారు.

విద్యార్థులు.. మెరికలు

గొల్లవిల్లి పాఠశాల విద్యార్థులు వాలీబాల్ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇటీవల జరిగిన పలు పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. వారిలో కొందరి గురించి.

తేజస్విని ప్రతిభ

గొల్లవిల్లికి చెందిన జంగా తేజస్విని వాలీబాల్‌లో ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో జరిగిన యూత్ నేషనల్ వాలీబాల్-2026 ఆంధ్రజట్టు తరఫున ప్రతిభ చాటారు. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగిన స్టేట్‌మీట్‌లో పదిసార్లు పాల్గొన్నారు. ఈ నెలలో తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి అమరావతి చాంపియన్ షిప్ పోటీల్లో కోనసీమ జట్టుకు కెప్టెన్‌గా ప్రాతినిధ్యం వహించారు.

భళా యశస్విని

గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన గాలిదేవర యశస్విని తిరుపతిలోని ఎంబీయూ యూనివర్సిటీలో స్పోర్ట్స్ కోటాలో ఉచిత సీటు సాధించారు. పశ్చిమ బెంగాల్‌లో సబ్ జూనియర్ నేషనల్‌లో అనంతపురంలో జరిగిన క్లస్టర్ మీట్‌లో గెలుపొంది పంజాబ్‌లో జరగనున్న సీబీఎస్‌ఈ నేషనల్స్ అర్హత సాధించారు.

ఈవీఎం గోదాము వద్ద భద్రత పెంచాలి

ముమ్మిడివరంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ముమ్మిడివరం: ముమ్మిడివరం ఎయిమ్స్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ గోదాము వద్ద నిఘా మరింత పెంచి భద్రత పెంచాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఎలక్టోరల్ అధికారులను ఆదేశించారు. ఎయిమ్స్‌లోని ఈవీఎం గోదామును శనివారం కలెక్టర్ పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రపరమైన అంశాలను ఆయన పరిశీలించారు. అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా నియంత్రించాలని సూచించారు. ముమ్మిడివరం తహసీల్దార్ టి.సుభాష్, ఎన్నికల అధికారులు బాలాజీ, బాబ్జీ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'బీసీల హక్కులను సాధిస్తాం'

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: బీసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకు నేషనల్ బీసీ దళ్ కృషి చేస్తోందని నేషనల్ బీసీ దళ్ ఉభయ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు డీవీవీ సత్యనారాయణ అన్నారు. శనివారం అమలాపురం అశోక్‌నగర్ సమావేశ మందిరంలో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జిల్లాలో నూతన కమిటీని నియమిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు స్థానిక ఎన్నికల్లో 34 రిజర్వేషన్ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలి

ముమ్మిడివరం: ఖరీఫ్ సీజన్‌లో వరి పైరులో ఎలుకల నివారణకు ఆయకట్టులోని రైతులంతా సామూహికంగా బ్రోమోడయోలోన్ మందుతో కూడిన ఎరను పెట్టాలని ఏడీఏ ఎంఏ షంషీ సూచించారు. ముమ్మిడివరంలోని రైతు సేవా కేంద్రం వద్ద మండల వ్యవసాయాధికారి ఎస్.ప్రశాంత్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. రైతులకు మందును పంపిణీ చేశారు. వ్యవసాయ విస్తరణాధికారి పి.కృష్ణయ్య పాల్గొన్నారు.

కాట్రేనికోన: సాముహిక ఎలుకల నివారణతో రైతులంతా తమ పంటను కాపాడుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం.వెంకటరామారావు పేర్కొన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం కందికుప్పలో సామూహిక ఎలుకల నివారణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో బి.మృదులు, రామచంద్రరావు, బి.శ్రీను, మధుబాబు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమలాపురం భట్లపాలెం బీవీసీ కళాశాలలో మాట్లాడుతున్న న్యాయవాది శ్రీనివాసరావు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: గంజాయిని అరికట్టడానికి అధికారులు, ప్రజలందరూ కృషి చేయాలని న్యాయవాది కేవీవీ శ్రీనివాసరావు కోరారు. భట్లపాలెం బీవీసీ కళాశాలలో మేనేజింగ్ డైరెక్టర్ బోణం విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కొన్నేళ్లుగా గంజాయి వినియోగం పెరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జేవీజీ రామరావు, దుర్గారావు, ప్యానల్ న్యాయవాదులు అత్యుతానందరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు ఆటలు అవసరం

నవోదయ జట్టుకు బహుమతి అందజేస్తున్న పరిపాలనాధికారి శివరాజ్‌మీనా

యానాం: చదువుతో పాటు ఆటల్లోనూ రాణిస్తే మంచి ఆరోగ్యం, చురుకుదనం ఉంటాయని వక్తలు పేర్కొన్నారు. వైఎస్సార్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో జాతీయ క్రీడాప్రాధికార సంస్థ(శాయ్) ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని శనివారం నిర్వహించారు. పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, సబ్ జడ్జి పద్మావతి, ఎస్పీ వరదరాజన్, సీఐ సురేష్‌బాబు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళి అర్పించారు. వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు.

కాట్రేనికోన: మేజర్ ధ్యాన్‌చంద్‌ను యువత ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని చెయ్యేరులోని శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డీవీఎస్ఎస్ వర్మ, ప్రిన్సిపల్ బి.రత్నరాజు పేర్కొన్నారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఉప్పలగుప్తం: అమలాపురం మండలం భట్లపాలెం బీవీసీ కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ కోచ్ ఎన్.వీరభద్రరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అక్షర ఇంటర్ నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరక్టరు విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ మదన్, ఏవో జక్కం కష్టారావు, గోకరకొండ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు సూచించారు. ధ్యానచంద్ జయంతి పురస్కరించుకుని అమలాపురంలోని పలు పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శనివారం నిర్వహించారు. జడ్పీ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, క్రీడాకారులు మొక్కలు నాటారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

విజేతలకు షీల్డ్ అందజేస్తున్న బీవీసీ అధ్యాపక సిబ్బంది

నాణ్యతలో డొల్లతనం

నిర్మాణంలోనే పెచ్చు ఊడిన డివైడర్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం-కాకినాడ రోడ్డులో నిర్మిస్తున్న డివైడర్‌లో నాణ్యతా లోపాలు వెలుగుచూస్తున్నాయి. డివైడర్ నిర్మించిన వారంలోపే డొల్లతనం బయటపడింది. రూ.15 లక్షలతో గోడలు నిర్మిస్తే అప్పుడే పెచ్చులూడుతున్నాయి. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజును వివరణ కోరగా ఏదైనా వాహనం ఢీకొని ఉంటుందని చెప్పారు. నిర్మాణంలో నాణ్యత, ప్రమాణాలు పాటిస్తున్నామని చెప్పారు.

గడపగడపకు వైకాపా

రామచంద్రపురం: పట్టణంలోని 7వ వార్డు గణేష్‌నగర్, రైలుగట్టు, యువనగర్ తదితర ప్రాంతాల్లో గడపగడపకు వైకాపా కార్యక్రమాన్ని రాజ్యసభ మాజీ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైకాపా నియోజకవర్గం కోఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

పుదుచ్చేరి అభివృద్ధికి శాఖల వారీగా నిధులివ్వండి:మల్లాడి

అసెంబ్లీలో ప్రసంగిస్తున్న మంత్రి మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: మౌలిక సదుపాయాలు, పర్యాటక అభివృద్ధి కోసం తన శాఖలకు గ్రాంటు ఇవ్వాలని ప్రజాపనులశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో శాఖల వారీగా ఇవ్వాల్సిన నిధుల గురించి ప్రొటెం స్పీకరు అన్బళగన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

డిప్యూటీ స్పీకరు ఇచ్చినా చాలు..

ఉప సభాపతి పదవి ఇచ్చినా చాలని భాజపా ఎమ్మెల్యే ఎ జాన్‌కుమార్ సభలో పేర్కొనడం చర్చనీయాంశమైంది. పుదుచ్చేరి స్పీకరు పదవి కోసం భాజపా పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు విడుదలై మూడున్నర నెలలు దాటినా ఇంతవరకు శాశ్వత సభాపతి నియామకం జరపలేదు. తాత్కాలిక సభాపతిగా నియమితులైన అన్నాడీఎంకే ఎమ్మెల్యే ఏ అన్బళగన్ అధ్యక్షతన సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్డీయే కూటమి ప్రధాన భాగస్వామి ఎన్నార్ పార్టీ అధ్యక్షుడు, సీఎం రంగసామి అనుభవజ్ఞుడైన అన్బళగన్‌ను స్పీకరుగా నియమించాలని భావిస్తున్నారు. మరోపక్క భాజపా జాన్‌కుమార్‌ను నియమించాలని భావిస్తోంది. పోటీ అనివార్యమని భావిస్తుండగా. శనివారం సమావేశంలో తనకు డిప్యూటీ స్పీకరు ఇచ్చినా చాలునని జాన్‌కుమార్ వ్యాఖ్యానించడం చర్చకు దారి తీసింది.

తెలుగులో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం

తెలుగులో 100, 99 మార్కులు సాధించిన విద్యార్థులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇంటర్మీడియట్ తెలుగు పరీక్షలో 100 మార్కులు సాధించిన దేవదీప్, 99 మార్కులు సాధించిన సంహిత, విజయ, సౌమ్య, ప్రభు తదితర ఎనిమిది మంది విద్యార్థులకు ప్రిన్సిపల్ నాగశ్రీనివాస్ బహుమతులు అందించారు. డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యవక్తగా డాక్టర్ ర్యాలి శ్రీనివాస్ ప్రసంగించారు. విద్యార్థులు ఉపన్యాసాలు, పాటలతో అలరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.శ్రీనివాస్, విభాగాధిపతులు డాక్టర్ ఎన్వీ రమణ, శ్రీరామమూర్తి, సుజాత, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా, భాషా దినోత్సవాలు

కుందూరులో క్రీడా, భాషాదినోత్సవాల విజేతలకు బహుమతుల అందజేత

పామర్రు, న్యూస్‌టుడే: మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో శనివారం క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు ఉత్సాహంగా నిర్వహించారు. కుందూరు ఉన్నత పాఠశాలలో పీడీ దుర్గాదేవి ఆటల పోటీలు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఇంద్రకంటి భానుకృష్ణమూర్తి తెలుగు క్విజ్, వ్యాసరచన, పద్య పోటీలు నిర్వహించగా విజేతలకు హెచ్ఎం బి.శ్రీనివాసరావు బహుమతులు అందించారు. పామర్రు, శివల, కె.గంగవరం, సత్యవాడ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు యర్రా ఈశ్వరుడు, కృపాలాల్, గిరిజాల సుబ్రహ్మణ్యం, ఎస్సార్‌కే సత్యారామ్ దినోత్సవాలు నిర్వహించారు.

అమలాపురం శ్రీవాగ్దేవి పాఠశాలలో తెలుగు కవుల వేషధారణలో విద్యార్థులు

ముమ్మిడివరంలో శ్రీ బాలాజీ కాన్వెంట్ వద్ద సంప్రదాయ దుస్తులతో విద్యార్థినులు

అష్టదిగ్గజ కవుల వేషధారణల్లో విద్యార్థులు

భాషతోనే సంస్కృతి మనుగడ

అమలాపురం పట్టణం, ముమ్మిడివరం, కాట్రేనికోనం, రామచంద్రపురం: తెలుగు భాష అభివృద్ధితోనే సంస్కృతి ఆధారపడి ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఘన సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు పండితులు సూర్యనారాయణ శర్మ గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● ముమ్మిడివరం కళాసాహితి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక జైబుద్ధా పార్కు వద్ద గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పి.శివనాగరాజు, వడ్డి నాగేశ్వరరావు, ఎం.ఆశీర్వాదం, పీవీఎస్ఎస్ వర్మ, పి.విజయ్‌కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

● ముమ్మిడివరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, శ్రీకృష్ణదేవరాయ మహిళా జూనియర్, రావు బహద్దూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాల వద్ద వేడుకలు నిర్వహించారు.

● కాట్రేనికోన జడ్పీఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు భాషా ప్రాముఖ్యతను వివరించారు. ● రామచంద్రపురంలోని భాష్యం స్కూల్లో తెలుగు భాషా దినోత్సవంలో విద్యార్థులు అష్టదిగ్గజ కవుల వేషధారణల్లో అలరించారు. ● మాతృభాష తెలుగును మన మాతృమూర్తి మాదిరి గౌరవించి ప్రేమించాలని యానాం రీజెన్సీ పబ్లిక్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు అన్నారు.

ఉప్పలగుప్తం: అమలాపురం మండలం పేరూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు చిత్రపటానికి నివాళి అర్పించి ఆయన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ప్రిన్సిపల్ విన్నా నరసింహస్వామి, పీపీ చంద్రబోస్, నాగమణి, మురళీకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: అమలాపురంలోని పరంజ్యోతి జూనియర్ కళాశాలలో కోనసీమ రచయితల సంఘం, మహిళాసంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం 50 మందితో కవి సమ్మేళనం నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక సీఈవో కత్తిమండ ప్రతాప్, కొండా నరసింహరావు, నల్లా నరసింహమూర్తి, బీవీవీ సత్యనారాయణ, మాకే బాలార్జున సత్యనారాయణ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో ముగిసిన పవిత్రోత్సవాలు

ముగింపు పూజల్లో పండితులు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్న శుద్ధోత్సవాలు (పవిత్రోత్సవాలు) శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, ఆవాహిత దేవతల హోమాలు, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సత్యం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వాసంశెట్టి సత్యం విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లను సహాయ కమిషనర్, ఈవో ఏవీదుర్గాభవాని పర్యవేక్షించారు. కార్యక్రమంలో అర్చకులు, పురోహితులు, వేదపండితులు, స్వస్తి వాచకులు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఇలాగేనా భోజనం పెట్టేది..?

● ఆహార భద్రతా కమిటీ సభ్యుడు కిరణ్ ఆగ్రహం

వంటలను పరిశీలిస్తున్న కిరణ్

అల్లవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో విద్యాభ్యాసం చేస్తున్న వారికి నిబంధనల ప్రకారం ఆహారం అందించాలని రాష్ట్ర ఆహార భద్రతా కమిటీ సభ్యుడు జక్కంపూడి కిరణ్ సూచించారు. శనివారం ఆయన అల్లవరం మండలం గోడి బాలుర గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహారం పెట్టడం లేదని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్‌లో నిత్యావసరాలు, ఇతర సరకుల వివరాలు నమోదు చేయకపోవడం, విద్యార్థులకు పాలు, పెరుగు లేకుండా భోజనం పెట్టడం, కూరలు పెట్టాల్సిన రోజు పలుచని సాంబార్‌తో అన్నం పెట్టడం వంటి లోపాలను గుర్తించి నిర్వాహకులను హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రైల్వే లైన్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

మామిడికుదురు, న్యూస్‌టుడే: కోటిపల్లి-నరసాపురం రైల్వే లైన్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి కోనసీమ ప్రజల దశాబ్దాల కాలం నాటి కలను సాకారం చేయాలని భాజపా ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు, కొబ్బరి దింపు, ఒలుపు కార్మికుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డపల్లి నాగేశ్వరరావు అన్నారు. మామిడికుదురులో శనివారం ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. 2002లో లోక్‌సభ మాజీ స్పీకర్ దివంగత బాలయోగి దీనిని ప్రతిపాదించారని, 24 ఏళ్లయినా ముందుకు కదలడం లేదన్నారు.

ఎన్‌కాస్‌కు కుందూరు పీహెచ్‌సీ ఎంపిక

పీహెచ్‌సీలో కేక్ కోస్తున్న ఎంపీపీ, సిబ్బంది

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, మెరుగైన వసతులు కల్పిస్తున్న కె.గంగవరం మండలం కుందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌కాస్)కు ఎంపికైందని వైద్యాధికారి డా. హేమసుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ పంపన నాగమణి, తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి బాబీ ఆధ్వర్యంలో సిబ్బంది కేక్ కోసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డీఎస్వీబీరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సామర్థ్యం ఆధారంగానే బోట్లకు అనుమతి

● సముద్రంలోకి వెళ్లే ప్రతి పడవకు ధ్రువీకరణ తప్పనిసరి

ఓడలరేవు మత్స్యకారులను సత్కరిస్తున్న రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్ నాయక్

అల్లవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఏడు ఫిషింగ్ ల్యాండ్ సెంటర్ల నుంచి సముద్రంలోకి వేటకు వెళ్లే ప్రతి బోటు సామర్థ్యాన్ని ధ్రువీకరించిన తర్వాత మాత్రమే అనుమతించనున్నట్లు రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్ నాయక్ తెలిపారు. శనివారం ఆయన ఓడలరేవులో పర్యటించారు. సముద్రంలో చిక్కుకుని శుక్రవారం గ్రామానికి చేరిన మత్స్యకారులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ట్రాన్స్‌పాండర్ల ఏర్పాటు

జిల్లాలో వేట సాగిస్తున్న ప్రతి బోటుకు ట్రాన్స్‌పాండర్ కచ్చితంగా ఏర్పాటు చేసుకుని, దీనిని ఆన్‌లోనే ఉంచుకోవాలన్నారు. ఇకపై ప్రతి ల్యాండింగ్ సెంటర్‌లో సాగర్ మిత్రలు వేటకు వెళ్లే బోట్ల సమగ్ర వివరాలు కచ్చితంగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మత్స్యకారుల నుంచి వివరాల సేకరణ

ఇళ్లకు చేరిన మత్స్యకారులను సముద్రంలో ఏవిధంగా ఇబ్బందులు పడ్డారు, వారు ఎన్నాళ్ల నుంచి వేట సాగిస్తున్నారు, వేటకు వెళ్లిన బోటు ఇంజిన్ సామర్థ్యం, సముద్రంలో వేట వారికి అలవాటు ఉందా? లేదా? అనే ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వానికి నివేదిక..

మత్స్యకారులు తమకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూడాలని కోరారు. బోటు యజమాని కొపనాతి రామకృష్ణవర్మ మాట్లాడుతూ తన బోటును పశ్చిమ బెంగాల్ నుంచి ఇక్కడికి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. కష్టసుఖాలు తెలుసుకుని నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. ఓడలరేవులో గోదావరి- సముద్రం కలిసే మొగ ప్రమాదకరంగా ఉండటంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. డ్రెడ్జింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మత్స్యకారులను సత్కరించారు.

ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ

ఆధారాలు సేకరిస్తున్న ఎస్సై బాషా, క్లూస్ టీం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: వానపల్లిపాలెంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఉప్పలగుప్తం ఎస్సై జానీ బాషా తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్లా రామకృష్ణ ఈ నెల 25న కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. ఆయన ఇంటి తలుపులు తెరిచి ఉండటం చూసిన స్థానికులు సమాచారం ఇచ్చారు. ఆయన వచ్చి పరిశీలించగా దొంగలు తాళాలు పగులగొట్టి బీరువాలోని 9 గ్రాముల బంగారం, 12 తులాల వెండి, రూ.25 వేల నగదు అపహరించుకుపోయినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

(c) eenadu